ఆదివారం
12.11.2025
సంపుటి : 22
సంచిక : 48
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

### పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు - విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన



**హైదరాబాద్, (నినాదం):** రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ ➤ 2వ పేజీలో..

### ఐదేళ్ల అడ్డగోలు దోపిడీని

## ప్రశ్నిస్తూనే ఉంటా

**ఎన్ని విమర్శలు చేసినా ఊరుకునేది లేదు**

**బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హెచ్చరిక**



**విజయవాడ, (నినాదం):** వైకాపా నాయకులు జగన్ మెప్పు కోసం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. విజయవాడలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధిని ఓర్చుకోలేని జగన్.. రాష్ట్రం, ప్రజలపై కుట్రలు చేస్తున్నారు. వైకాపా అంతరించిపోయే పార్టీ.. అందుకే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ధైర్యం ఉంటే చర్చకు రండి. వైకాపా నాయకులు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోలేరు. వివేకా హత్య కేసులో దోషులను జగన్ వెనకేసుకొస్తున్నారని ఆదినారా యణ రెడ్డి ఆరోపించారు. గత ఐదేళ్లలో వైసిపి అడ్డగోలుగా దోచుకున్న అవినీతి వ్యవహారాన్ని మొత్తాన్ని బయటపెడుతానంటూ ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు. టైంపాస్ రాజకీయాలు చేయననని.. రాష్ట్రం, ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

➤ 2వ పేజీలో..

### ఎమ్మెల్యేలు సరిగ్గా...

# పనిచేయడం లేదు



- 48 మంది ఎమ్మెల్యేలలో నిర్లక్ష్యం
- ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధ
- వినకపోవడంతో నోటీసులు జారీ చేస్తాం
- పెన్షన్ల పంపిణీకీ దూరం ఉంటున్నారు
- పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తాం
- ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు సీరియస్

టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వినకపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

### అల్‌ఖైదా అనుబంధ

## సంస్థ దురాగతం

### మాలీలో ఐదుగురు భారతీయుల కిడ్నాప్



మిగతా 2వ పేజీలో..

**న్యూఢిల్లీ, (నినాదం) :** ఆఫ్రికా దేశం మాలీలో ఐదుగురు భారతీయులను ఉగ్రమూకలు కిడ్నాప్ చేశాయి. ఇది అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న మూకల పనేనని అక్కడి వార్గాలు చెబుతున్నాయి. స్థానికంగా ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు చేపడుతున్న సంస్థలో ఆ ఐదుగురు పనిచేస్తున్నారు. వారు కిడ్నాప్‌కు గురైన విషయాన్ని సంస్థ ధ్రువీకరించింది. రాజధాని బొమాకోలోని

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

- కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు
- 22,330 మందికి ఉపాధి కల్పన
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- పలు పరిశ్రమలకు శంకుస్థాపన
- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం





ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడి భాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన

➤ మిగతా 2వలో..

### అమెరికాలో తెలుగు

## విద్యార్థి మృతి

### ఆకస్మిక మృతితో శోకసంద్రంలో కుటుంబం



**బాపట్ల, (నినాదం):** అమెరికాలో మరో తెలుగు జ్యోతి ఆరిపోయింది. బాపట్ల జిల్లాకు చెందిన అమ్మాయి మృత్యువాత పడింది. ఉన్నత విద్యనభ్యసించి కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో ఎన్నో ఆశలతో అమెరికాలో అడుగుపెట్టిన ఆ విద్యార్థిని ఆశలు అడియాశలయ్యాయి. చదువు పూర్తి చేసుకుని.. కొద్దిరోజుల్లో కొలువులో చేరుతుందని ఆశగా ఉన్న ఆ కుటుంబ ఆశల దీపాన్ని విధి వెక్కిరించింది. అనారోగ్యం రూపంలో ఆమెను బలిగొంది.

➤ మిగతా 2వలో..

### పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్

## మధ్య ఘర్షణలు

- శాంతి చర్చలు విఫలమవడంతో ఘర్షణ
- సైనికులు, పౌరులతో సహా వందల మంది మృతి



2

## భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

### పూర్తి చేసేది కూడా తామే - భక్త కనకదాసు జయంతిలో మంత్రి లోకేశ్

**అనంతపురం, (నినాదం):** భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహానీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. ➤ మిగతా 2వలో..




### ఎర్రచందనం స్మగ్లర్లపై

# ఉక్కుపాదం

- కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం
- ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు
- అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక
- అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష




**అమరావతి,(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌ల ను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదాము ను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. “ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. ‘ఆపరేషన్ కగార్’ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు” అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు ➤ మిగతా 2వలో..

### కుప్పం నియోజకవర్గం పరిశ్రమల గేట్‌వేగా

## మారింది

చంద్రబాబు, లోకేశ్ కృషితోనే ఇది సాధ్యమైంది

ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



➤ మిగతా 2వలో..

### ఈసీ ఏకపక్షంగా

## వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్, (నినాదం):** దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

➤ మిగతా 2వలో..

## వైఎస్ వివేకానంద హత్య కేసులో కీలక మలుపు

### ఇద్దరు పోలీసు అధికారులపై కేసు నమోదు

**అమరావతి, (నినాదం):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి వివేకా కుమార్తె వైఎస్ సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై తప్పుడు కేసులు నమోదు చేయించిన ఇద్దరు పోలీసు అధికారులపై పులివెందుల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డి అనే ఇద్దరిపై ఈ కేసులు నమోదయ్యాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు వెలువడిన ➤ మిగతా 2వలో..



### విమానాశ్రయాల్లో

# గందరగోళ పరిస్థితులు

పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్థాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్థరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

## భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కళ్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి సవిత తనతో పోట్లాడుతుంటారని.. బీపీ బిల్లలు వేసుకోమని చెప్పానన్నారు. ఆమె శాఖ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. నవంబర్ 8న భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. కర్ణాటకలోని బాడా గ్రామంలో 1509లో జన్మించిన భక్త కనకదాస అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్నతనం నుంచే శ్రీకృష్ణుడికి పరమ భక్తుడు. సాధారణ ప్రజలకూ అర్థమయ్యేలా ఎన్నో కీర్తనలు, గ్రంథాలను రాశారు. తన జీవితాన్ని శ్రీ కృష్ణ పరమాత్మ సేవకు వినియోగించారు. ఈయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి కర్ణాటక ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తుంది. కురబలు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలోనూ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు.

### వైఎస్ వివేకానంద

# హత్య కేసులో కీలక మలుపు

తర్వాత కేసులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసు 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో జరిగింది. ఆయన ఇంట్లోనే మృతదేహం కనుగొన్నారు. ఈ కేసు సీబీఐకి హైకోర్టు అప్పగించింది. విచారణ సమయంలో ఆరోపణలు, సాక్షుల మరణాలు, తప్పుడు కేసులు చాలా వచ్చాయి 2019-2021 మధ్య, వివేకా హత్య కేసు దర్యాప్తులో సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై రాజేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి నేతృత్వంలో తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపణ. ఇవి కేసు దర్యాప్తును ప్రభావితం చేయ డానికి, సాక్షులను బెదిరించడానికి ఉద్దేశించినవని ఆరోపణలు ఉన్నా యి. సుప్రీంకోర్టు ఇటీవల వివేకా కేసు ట్రాన్స్‌ఫర్, మరిన్ని దర్యాప్తులపై తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా, తప్పుడు కేసులపై చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొత్తం 22 మంది సాక్షుల విచారణలో ఈ అధికారుల పాత్ర బయటపడినట్లుగా తెలుస్తోంది. పులివెందుల పోలీసులు శుక్రవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఇది సెక్షన్లు 211 (తప్పుడు కేసు నమోదు), 506 (బెదిరింపు) కింద కేసు రిజిస్టర్ చేశారు. సీబీఐ వివేకా హత్య కేసులో దూకుడుగా దర్యాప్తు చేస్తున్న సమయంలో వివేకా పీఏ కృష్ణారెడ్డి తనను వైఎస్ సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితోపాటు సీబీఐ ఎస్పీ రాంసింగ్ బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంసింగ్ తప్పుడు వాంగ్మూలం ఇవ్వాలని అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చెప్పాలని బెదిరించారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ సంచలనాత్మకమైన హత్య కేసులో దర్యాప్తు జరుపుతున్న అధికారిపై నేరుగా రివర్స్ లో పోలీసులు కేసు పెట్టడం అప్పట్లోనే కలకలం రేపింది. అప్పటి ప్రభుత్వం వివేకా కేసులోసీబీఐపై ఆరోపణలు చేస్తూ రావడతో .. విచారణకు సహకరించలేదని తేలిపోయింది. సీబీఐని తప్పు పట్టడానికి, విచారణను స్లో చేయడానికి ఈ తప్పుడు కేసుల వ్యూహం ఎంచుకు న్నారని అనుమానిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆ కేసులన్నీక్వాష్ చేసి.. తప్పు డు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఇప్పు డు కేసులు నమోదు చేశారు. ఒకరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరొ కరు సర్వీసులో ఉన్నారు. ఆ అధికారిని సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యేలు సరిగ్గా పనిచేయడం లేదు

**అమరావతి, (నినాదం):** తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమ స్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటు న్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మె ల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

#### ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

అనం తరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవి ష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయ బోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపా యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశ్ర మల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మ హిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థాని క పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరి త్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రా మిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి

బాపట్ల జిల్లా కారం చేడుకు చెందిన యార్లగడ్డ రామకృష్ణ, నాగమణి దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మి (23) విజయవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. ఉన్నత చదువుల కోసం అమెరికాలోని ఓ యూనివర్సిటీలో ఎంఎస్ కంప్యూటర్స్ విభాగంలో 2023లో చేరింది. ఇటీవల విద్యాభ్యాసం కూడా ముగియడంతో అక్కడే స్నేహితులతో కలిసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. మూడు రోజుల క్రితం జలుబు, ఆయాసంగా ఉందని.. చికిత్స కోసం ఈనెల 9కి వైద్యుల అపాయింట్‌మెంట్ తీసుకున్నానని గురువారం రాత్రి కుటుంబ సభ్యులకు తెలిపింది. అదే రోజు రాత్రి స్నేహితులతో కలిసి నిద్రపోయింది. రాజ్యలక్ష్మిని ఉదయం స్నేహితులు నిద్రలేపేందుకు ప్రయత్నించగా.. ఎలాంటి స్పందన లేదు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మరణవార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తల్లిదండ్రులిద్దరూ అచేతన స్థితిలో ఉండిపోయారని మృతురాలి సోదరుడు రాజా తెలిపారు. రాజ్యలక్ష్మి మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. అమెరికాలో రాజ్యలక్ష్మి మృతి చెందడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాన్ని అమెరికా నుంచి తీసుకొచ్చేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# కుప్పం నియోజకవర్గం పరిశ్రమల గేట్‌వేగా మారింది

**అమరావతి:** ప్రపంచ ప్రఖ్యాత యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని, అందుకు కుప్పం నియోజకవర్గం గేట్‌వేగా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని ఆమె కొనియాడారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అనురాధ అభివర్ణించారు.

అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇకపై కుప్పం నుంచే సరఫరా అవుతుందని ఆమె ప్రకటించారు. ఇందుకోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 613 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించడంతో పాటు, లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి అనుబంధ రంగాల్లో వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో భాగమైందని, దానికి కుప్పం ప్రవేశ ద్వారంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ గత 16 నెలలుగా దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. ఆయన అవిశ్రాంత కృషితో ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించగలిగారని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని అనురాధ తీవ్రంగా విమర్శించారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని మండిపడ్డారు.

నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, గంజాయి, కిడ్నాప్‌లు, అత్యాచారాలతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తన సొంత పరిశ్రమలైన నకిలీ మద్యం, అక్రమ మైనింగ్ దందాలు మూతపడతాయనే భయంతోనే జగన్ ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ హయాంలో పీపీఏలు రద్దు చేయడం వల్ల ప్రజల సొమ్ము రూ.10,000 కోట్లు జరిమానాగా కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఎన్ని గిమ్మిక్కులు చేసినా, కుట్రలు పన్నినా రాష్ట్రాభివృద్ధిని ఆపలేరన్నారు. రాష్ట్రాన్ని కాపాడేది, జగన్ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని ఆమె స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమను తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

## బీహార్‌లో ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

**- హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తుపై ఆలోచిస్తా**

**- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వెల్లడి**

హైదరాబాద్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ఠ సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. ఎన్డీటీవీకి ఇచ్చిన 'వాక్ ది టాక్' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది. తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు. అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు. ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

## ఆల్‌ఖైదా అనుబంధ సంస్థ దురాగతం

మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు. అయితే, ఈ విషయంపై అక్కడి ఉగ్రవాద సంస్థలు ఏవీ ఇంకా స్పందించలేదు. మాలీలో ప్రస్తుతం మిలటరీ జంటా పాలన సాగుతోంది. మరోవైపు అల్ ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థలకు అనుబంధంగా పనిచే స్తున్న ఉగ్రమూకలు దేశంలో రణరంగం సృష్టిస్తున్నాయి. వారికి అడ్డుకట్ట వేయలేక సైన్యం నానా కష్టాలు పడుతోంది. అసలే ఆర్థికకష్టాల్లో ఉన్న దేశంలో అంతర్గత కుమ్ములాటలు పరిస్థితిని నానాటికీ దిగజారుస్తున్నాయి. అల్ ఖైదా అనుబంధ జేఎన్ఐఎమ్ ఉగ్రసంస్థ దేశంలోకి ఇంధనం రాకుండా అడ్డుకోవడంతో అవస్థలు తీవ్రమయ్యాయి. మాలీలో విదేశీయుల అపహ రణలు నిత్యకృత్యంగా మారాయి. వర్గాల మధ్య కుమ్ములాటలతో మాలీ 2012 నుంచి అల్లకల్లోలంగా మారింది. సెప్టెంబర్‌లో కూడా జేఎన్ఐఎమ్ ఉగ్రవాదులు విదేశీయులను కిడ్నాప్ చేశారు. యూఏఈకి చెందిన ఇద్దరిని, ఒక ఇరాన్ దేశస్థుడిని బొమాకోకు సమీపంలో కిడ్నాప్ చేశారు. 50 మిలియన్ డాలర్లు ఇచ్చాక వారిని విడిచిపెట్టారు.

## ఐదేళ్ల అడ్డగోలు దోపిడీని ప్రశ్నిస్తూనే ఉంటా

ఈ మేరకు మాజీ సీఎం జగన్‌పై ఆదినారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతిపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడానని.. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, మోసాలను, దోపిడీని ప్రస్తావించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు తనపైన వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా వేదికగా తనపై అబద్దాలు ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ మెప్పు పొందేందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. అనవసరంగా, అన్యాయంగా, వ్యక్తిగతంగా విమర్శలు చేశారన్నారు. తనపై అనవసరంగా నోరు పారేసుకున్న నాయకులకు తప్పకుండా సమాధానం చెబుతానని వార్నింగ్ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమిలో అభివృద్ధి జరుగు తుందనేది వాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాని మోడీ సహకారంతో ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కేంద్రం సహకారంతో రాష్టాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. దేశంలో ఉన్న పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లు రాయలసీమకు కూడా అందిస్తున్నారని తెలిపారు. మోడీ సహకారం, చంద్రబాబు పట్టుదల వల్ల అనేక ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అమరావతి, విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్‌ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అనేది వాస్తవమని తెలిపారు. ఇటువంటి అభివృద్ధిని ఓర్చుకోలేని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం మీద, ప్రజలపైన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని.. వైసీపీ అన్యాయాలు, అక్రమాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. వైసీపీ అంతరించిపోయే పార్టీ అని అందుకే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్

# మధ్య ఘర్షణలు

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమా వేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫల మవ డానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలి బన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకి స్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమ య్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామా బాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమ యంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘ టిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహ ద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడు ల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయ పడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటిం చింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



# అధికారుల సమన్వయంతో మద్దెల చెరువుకి పునర్ వైభవం

**మా పోరాటం ఫలించింది ఆకుల సతీష్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని 11 ఎకరాల విస్తీర్ణం కలిగిన మధ్యల చెరువు కబ్జాదారులతో చెర పట్టబడింది. కబ్జాలను రామయ్య చర నుండి విముక్తి కలిగించాలని ఆకుల సతీష్ అతని బృందం కలిసి 2024 సంవత్సరం అక్టోబర్ 3న ఫిర్యాదు చేశారు. వారి పిర్యాదు మేరకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సర్వే చేసి మద్దెల చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అధికారులు అక్రమ నిర్మాణాలకు కూల్చివేసిన 11 ఎకరాల మద్దెల చెరువు తిరిగి కబ్జాలకు గురయ్య అవకాశం ఉన్నందున ఇరిగేషన్, హైడ్రా అధికారులు కలిసి మద్దెల చెరువు పున రుద్ధరణ పనులు ప్రారంభించినందుకు ఇరిగేషన్, హైడ్రాధికారులకు ఆకుల సతీష్ అతని బృందం ధన్యవాదాలు తెలిపారు. చెరువును కబ్జా పెట్టి ఫామ్ హౌస్ లో కాంపౌండ్ వాల్ చెట్లను పెంచిన జానకి రామయ్య పై క్రిమినల్ కేసు ఎందుకు నమోదు చేయలేదని వారు అధికారులను ప్రశ్నించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు కార్పొరేటర్లకు అందజేసిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం, నవంబర్8 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం నగర కార్పొరేటర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మ యుగంధర్ అందజేశారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను డాక్టర్ తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ఖమ్మం నియోజకవర్గం లోని డివిజన్ల కార్పొరేటర్లకు అధ్యక్షులకు మండల నాయకులకు అందజేయడం జరిగింది. మంజూరిన ఈ చెక్కులను కార్పొరేటర్లు, నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను అందజేయాల్సిందిగా డాక్టర్ తుమ్మల యుగంధర్ కోరారు


केनरा बैंक కెనరా బ్యాంక్
भारत सरकार का उपक्रम (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
सिंडिकेट Syndicate

రీజినల్ ఆఫీస్, ఆపరేషన్స్ సెక్షన్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నార్త్
ఇమెయిల్ : oprrohyd2@canarabank.com
సెల్ : 9966666005, 9177761439

## లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్ఓఏ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్ఓఏ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరిచెదరు.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెంబర్ | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు మరియు చిరునామా |
|---|---|---|---|---|
| 1 | జడ్చర్ల (13421) 919490763463 | 59 | 2479 | నవీన్ కుమార్ యెల్లిశెట్టి ఇ.నెం. 3 2 672 చప్పల్ బజార్ కాచిగూడ 500027 |
| 2 | అమీర్‌పేట్-2 (13039) 9821526309 | 542 | 2360 | టి ప్రకాష్ రెడ్డి, ప్లాట్ నెం-14 ఫేజ్-1 కల్యాణ్ నగర్ 500038 |
| 3 | అమీర్‌పేట్-2 (13039) 9821526309 | 320 | 4667 | క్లిఫ్టన్ సోరిస్, ఇ.నెం. 8-2-603-225-ఎ1 సింగడా బస్తీ బంజారా హిల్స్, రోడ్ నెం. 10, 500034 |
| 4 | అమీర్‌పేట్-2 (13039) 9821526309 | 364 | 16520 | మన్నె అనిల్ కుమార్, తండ్రి మన్నె కృష్ణ, 1-90-2-ఇ ఎ, శ్రీ సాయి నిలయం, వినాయక నగర్, మాదాపూర్, శేరిలింగంపల్లి-500081 |
| 5 | అమీర్‌పేట్-2 (13039) 9821526309 | 10 | 3677 | పి సూర్యనారాయణ రావు, 209 బ్లాక్ ఇ శాంతి గార్డెన్ అపార్ట్‌మెంట్స్ నాచారం, హైదరాబాద్ - 500076 |
| 6 | సికింద్రాబాద్ సరోజినీ దేవి రోడ్ (0845) 9849156158 | 390 | 5390 | సంధ్య రాణి మధాంష్ 12-13-691/16 మరియు 17 నాగార్జున నగర్ లేన్ 1 స్ట్రీట్ నెం 13 తార్నాక 500017 |
| 7 | సికింద్రాబాద్ సరోజినీ దేవి రోడ్ (0845) 9849156158 | 415 | 9429 | సుజాత ఎస్. ఇ.నెం. 2-2-3/బి/6 సుప్రియ ఓటిఐ డిడి కాలనీ సి-51 హైదరాబాద్ 500007 |
| 8 | కంటోన్మెంట్ బ్రాంచ్ (2620) 9966666465 | 130 | 12744 | ఎం. గౌరిశంకర్ ఇ.నెం. 5 234 2 శ్రీనగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్ సికింద్రాబాద్ 500015 |
| 9 | కంటోన్మెంట్ బ్రాంచ్ (2620) 9966666465 | 302 | 24312 | విద్యా రాణి అశోక్ తాల్ ఇంటర్నేషనల్ ఇండియన్ స్కూల్ పోస్టు బాక్స్ 14861, జెద్దా-21434 కెఎస్ఎ ఫోన్ 6739073/74 000000 |
| 10 | మెహదీపట్నం (13007) 917091443929 | CB 406 | 12648 | అఫ్రోజ్ ఖాన్ మరియు గఫర్ ఖాన్- ఇ.నెం. 12 2 37/8/3/2 గ్రౌండ్ ఫ్లోర్ మురాద్ నగర్ హైదరాబాద్ 500028 |
| 11 | మెహదీపట్నం (13007) 917091443929 | SB 36 | 11812 | జి. కృపాచంద్ - ఫ్లాట్ సం. 203 అయోధ్య అపార్ట్‌మెంట్స్, అయోధ్య నగర్, మెహదీపట్నం, 500028 |
| 12 | మెహదీపట్నం (13007) 917091443929 | CB 14 | 12744 | ఎండి సమియుల్లా ఖాన్, జీనాథ్ ఉన్నిసా బేగం, మొహమ్మద్ సైఫులా ఖాన్-9-4-62/99, మేరాజ్ కాలనీ, టోలిచౌకీ, హైదరాబాద్ 500008 |
| 13 | మెహదీపట్నం (13007) 917091443929 | CB 325 | 12001 | మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ఖాన్ పోస్టు బాక్స్: 1765, మక్కా కెఎస్ఎ, కె.ఎస్.ఎ., 000000 |
| 14 | మెహదీపట్నం (13007) 917091443929 | SB 20 | 11664 | మహ్మద్ షరీఫ్ షాహిద్ - 12-2-831/15/3, మెహదీపట్నం, హైదరాబాద్, |
| 15 | మెహదీపట్నం (13007) 917091443929 | CB 298 | 12744 | ముర్తుజా రజ్వీ - కేరాఫ్ ఎమిరేట్స్, పి ఓ 686, దుబాయ్, యుఎఇ, ఇతరులు, ఎఇ 000000 |
| 16 | మెహదీపట్నం (13007) 917091443929 | SB 563 | 15535 | సలీహా సుల్తానా, సబీహా సుల్తానా తాజ్వార్ సుల్తానా - ఇ.నెం. 2-4-72/3, ఫ్లాట్ నెం 10, పర్వా రెడ్డి హిల్స్, ఉప్పల్‌పల్లి, రాజేంద్ర నగర్, హైదరాబాద్, 500048 |
| 17 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 148 | 2360 | ఎ.ఆర్. క్రిష్ జనరల్ బజార్ ఆర్‌పి రోడ్ సికింద్రాబాద్ 500003 |
| 18 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 72 | 4720 | అనిల్ శర్మ 52, సూర్య ఎన్‌క్లేవ్ తిరుమల్‌గిరి (ఫోన్ 27791357/55299099) 500016 |
| 19 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 39 | 2750.07 | డి రాజ్ కుమార్ ఇ.నెం. 4 బివై ఎ జలాల్ గార్డెన్స్ వెస్ట్ మారేడ్‌పల్లి 500003 |
| 20 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 201 | 4720 | కె. సజ్జన్ బాయి కేరాఫ్ సుభాష్ మెడికల్ హాల్ 7-2-6 సుభాష్ రోడ్ సుబాష్ రోడ్ 500003 |
| 21 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 224 | 4720 | శ్రీమతి టి లావణ్య, సీనియర్ క్లర్క్ సిపిఓ రైల్వేనిలయం 4వ అంతస్తు, బిల్స్ సెక్షన్, సికింద్రాబాద్ ఇ.నెం. 1/1/421/1 వి వి అపార్ట్‌మెంట్స్, గాంధీనగర్ 500080 |
| 22 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 238 | 7080 | వై సూర్యనారాయణ 102 6-3-596/45 వెంకటరమణ కాలనీ హైదరాబాద్ 500003 |
| 23 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 215 | 7080 | వై. సూర్యనారాయణ 102 శ్వేత అపార్ట్‌మెంట్స్, వెంకటరమణకాలనీ ఖైరతాబాద్ హైదరాబాద్ 500004 |
| 24 | సికింద్రాబాద్ పాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 44 | 10667 | తిక్కవరపు వెంకట్ ఆర్ 8-2-703 ఎ 6-సి, రోడ్ నెం 12. బంజారా హిల్స్ 500034 |
| 25 | సుల్తాన్ బజార్ (0844) 7382932279 | 160 | 8024 | బి వెంకటేష్ ఇ.నెం. 2-2-1167/3/39/1 హైదరాబాద్ హైదరాబాద్ 500001 |
| 26 | సుల్తాన్ బజార్ (0844) 7382932279 | 188 | 7148 | కె. ఉమా ఇ.నెం. 1 8 41 చిక్కడపల్లి హైదరాబాద్ 500095 |
| 27 | సోమాజిగూడ (1787) 7382932274 | 355 | 4719/- | ఎస్‌కె మూర్తి - డిఆర్. కెకె మూర్తి - డిఎల్ఆర్ఎపిఓయు 9201 52007 బి503 పాషా కోర్ట్ 680 గ్రీన్‌ల్యాండ్ సోమాజిగూడ - 500082 |
| 28 | సోమాజిగూడ (1787) 7382932274 | 376 | 4206/- | అలకానంద జి ఇ.నెం. 8-2-351/జి/జి/3 రోడ్ నెం. 3 బంజారాహిల్స్ హైదరాబాద్-34 |
| 29 | సోమాజిగూడ (1787) 7382932274 | 210 | 7080/- | బాలా త్రిపుర సుందరి ఇ.నెం. 6-3-1085/1 ఫ్లాట్ నం. 704 VII ఆల్పైన్ హైట్స్ సోమాజిగూడ హైదరాబాద్ |
| 30 | సోమాజిగూడ (1787) 7382932274 | 255 | 14160/- | సిఎస్ జయలక్ష్మి బి-34 శతీ శిఖర సోమాజిగూడ హైదరాబాద్ |
| 31 | సోమాజిగూడ (1787) 7382932274 | 68 | 7080/- | కె చిరంజీవి తండ్రి లేట్ కె రమాకాంతం ఇ.నెం. 1-11-196, ఫ్లాట్ నెం. 204 వేమ కమల టవర్స్ శ్యామలా బేగంపేట్ హైదరాబాద్ |
| 32 | సోమాజిగూడ (1787) 7382932274 | 408 | 14160/- | టి రామ్ మోహన్ రెడ్డి ఫ్లాట్ నెం. 119, డి4 బ్లాక్ శాంతిశిఖర అపార్ట్‌మెంట్స్, సోమాజిగూడ హైదరాబాద్ |
| 33 | సోమాజిగూడ (1787) 7382932274 | 6 | 7080/- | తనియాత్ రెహ్మాన్ ఇ.నెం. 6-3-1103/8/31 వెనుక గుల్రెజ్ అపార్ట్‌మెంట్, సోమాజీగూడ, హైదరాబాద్ |
| 34 | అమీర్‌పేట్ (0648) 7382932147 | 172 | 1204 | మొహమ్మద్ మషియాతుల్లా 71616, అమీర్‌పేట్, హైదరాబాద్ |
| 35 | అమీర్‌పేట్ (0648) 7382932147 | 362 | 5694 | వై రఘునందన్ సి ఓ కిషోర్ మ్యాచింగ్ సారీమిర్స్ |
| 36 | అమీర్‌పేట్ (0648) 7382932147 | 1161 | 3299 | ఎస్ కె ఆర్ ప్రసూనాంబ ఫ్లాట్ 122 ఫ్లాట్ 002 హిమకీర్తి, ఫేజ్ 3 కళ్యాణ్ నగర్ |
| 37 | అమీర్‌పేట్ (0648) 7382932147 | 167 | 8024 | ఎ. సుందర్ రావు 6.3.841 విట్టల్ రెడ్డి బిల్డింగ్, అమీర్‌పేట్ హైదరాబాద్ |
| 38 | అమీర్‌పేట (0648) 7382932147 | 1024 | 8017 | బి రామ చంద్ర రెడ్డి ఫ్లాట్ 9 తాహిర్విల్లా, యూసుఫ్‌గూడ చెక్ పోస్ట్ |
| 39 | అమీర్‌పేట (0648) 7382932147 | 365 | 25016 | కమలేష్ గుప్తా 4 3 50 1 7 8 శ్రీ హనుమవ్యాయమ్స్, కె ఎస్ లేన్ సుల్తాన్‌బజార్ |
| 40 | అమీర్‌పేట (0648) 7382932147 | 1060 | 12508 | పి వేంకటేశ్వర రావు ఇ.నెం. టిఆర్‌టి 1211, సనత్‌నగర్ కాలనీ |
| 41 | అమీర్‌పేట (0648) 7382932147 | 161 | 12136 | కృష్ణ మూర్తి వి ఎఫ్ 401 ఫ్లాట్ నెం డి 66 67, సూర్య రెసిడెన్సీ |
| 42 | డిఫెన్స్ పెన్షన్ డిస్‌బర్స్‌మెంట్ ఆఫీస్ (13051) 7978663011 | 3002 | 1574 | అష్రఫ్ ఖాతూన్, పిఓ. బాక్స్ నెం 16760, జెద్దా 21474, సౌదీ అరేబియా, రియాద్ |
| 43 | డిఫెన్స్ పెన్షన్ డిస్‌బర్స్‌మెంట్ ఆఫీస్ (13051) 7978663011 | 523 | 7080 | సి బధిరి నారాయణ సి లక్ష్మి తులసి, 6-3-609/161, ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ, 500028 |
| 44 | డిఫెన్స్ పెన్షన్ డిస్‌బర్స్‌మెంట్ ఆఫీస్ (13051) 7978663011 | 420 | 7080 | నయాలా అంబెరీన్ భర్త షేక్ ఫారూఖ్, జలాలున్ జహనారా, నం, 503, రాయల్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్స్, మాసాబ్ ట్యాంక్ 500028 |
| 45 | డిఫెన్స్ పెన్షన్ డిస్‌బర్స్‌మెంట్ ఆఫీస్ (13051) 7978663011 | 3020 | 6492 | నైమా హాషీమ్, 10-5-37, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, 500028 |
| 46 | డిఫెన్స్ పెన్షన్ డిస్‌బర్స్‌మెంట్ ఆఫీస్ (13051) 7978663011 | 1020 | 4354 | సయ్యద్ జమీల్ అహ్మద్, ఇ.నెం. 8 2 674 బి 2 4, రోడ్ నెం 13 బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500034 |

తేది: 09.11.2025, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



SMFG Grihashakti — Nayi Asha, Naya Vishwas.

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్ జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

### స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు SMFG సెక్యూర్డ్ క్రెడిటార్ వారు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "అక్కడ ఏదైతే ఉన్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏమున్నదో అది మొత్తం" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం. | స్థిరాస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 606107210157416<br>1. బొమ్మారపు సురేష్ తండ్రి యాదగిరి బొమ్మారపు<br>2. బి. మాధవి తండ్రి కృష్ణ<br>3. శ్రీ జగదాంబ ఎంటర్‌ప్రైజెస్ | ఎస్ఆర్ఓ నల్గొండ వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా, భోదాన్ పోచంపల్లి మం॥, దేశ్‌ముఖి గ్రా॥ వద్ద సర్వే నెం. 109 & 108/పి లలో 200 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 336లో నిర్మించబడిన రెండు అంతస్తుల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక హాల్, రెండు బెడ్ రూములు, కిచెన్ (ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ॥అ॥లు) మరియు 1వ అంతస్తులో ఒక హాల్, రెండు బెడ్ రూములు, కిచెన్ (ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ॥అ॥లు) కలిగి ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం 343, ఉత్తరం: ప్లాట్ నెం. 337/హెచ్, దక్షిణం: ప్లాట్ నెం. 335. | రూ. 31,40,000/-<br>రూ. 3,14,000/- | 26.11.2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ వరకు | 25.11.2025 |
| 2. | రుణ ఖాతా నెం.: 607307510618752 & 607307210574963<br>1. కొండ్లెపు శంకర్ తండ్రి బాబయ్య కొండ్లెపు<br>2. కొండ్లెపు వనిత<br>3. శ్రీ గురుదాత మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ | తెలంగాణ - 503165, నిజామాబాద్, ధర్పల్లి గ్రా॥ & మం॥ వద్ద ధర్పల్లి గ్రామ శివారు సర్వే నెం. 1190/ఏలో 160.36 చ॥గ॥లు లేదా 134.08 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం యొక్క మొత్తం భాగము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. రాజ గంగయ్య ఖాళీ స్థలంలోని భాగము, దక్షిణం: ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, తూర్పు: రోడ్డు, పడమర: కండ్లెపు శంకర్ యొక్క ఖాళీ స్థలంలోని భాగము. | రూ. 16,50,000/-<br>రూ. 1,65,000/- | 26.11.2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ వరకు | 25.11.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్ మరియు క్రింద తెలిపిన వెబ్‌సైట్ చిరునామా లింక్ (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు మా అధీకృత అధికారి శ్రీ కర్రి సాయిరాం, అతని మొబైల్ నెం. 7032999880, ఇ-మెయిల్: Karri.Sairam@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దే, అతని మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.comకు సంప్రదించవచ్చును.
ప్రదేశం: యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి,
తేది: 06.11.2025 — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



## OXYGENTA PHARMACEUTICAL LIMITED
(Subsidiary of Virupaksha Organics Limited)
Regd. Office: Survey No.252/1, Aroor village, Sadasivapet Mandal, Medak District, Medak, Telangana, 502291, India.
Corp.Office: Level-I, Plot No. B1 & B2, IDA Gandhinagar, Kukatpally, Hyderabad-500037, Telangana, India.
Phone No. 040-23355938. CIN: L24110TG1990PLC012038
Email IDs: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, website: www.oxygentapharma.com

### STATEMENT OF UN AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER 2025

(Rs. in Lakhs)

| S. No | Particulars | Quarter Ended | | | Half Year Ended | | Year Ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2025 | 30-06-2025 | 30-09-2024 | 30-09-2025 | 30-09-2024 | 31-03-2025 |
| | | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| 1 | Total Income from Operations | 1,424.61 | 1,530.37 | 1,475.45 | 2,954.99 | 2,739.78 | 11,060.77 |
| 2 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | (643.78) | (813.62) | (277.33) | (1,457.40) | (559.03) | (1,408.14) |
| 3 | Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items) | (643.78) | (814.80) | (277.33) | (1,458.79) | (559.03) | (1,435.14) |
| 4 | Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/ or Extraordinary items) | (493.04) | (610.61) | (285.38) | (1,103.87) | (421.71) | (1,029.65) |
| 5 | Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)] | (493.04) | (610.61) | (285.38) | (1,103.87) | (421.71) | (1,040.38) |
| 6 | Paid up Equity Share Capital (Rs.10/- Per Equity Share) | 3,698.35 | 3,698.35 | 3,548.35 | 3,698.35 | 3,548.35 | 3,698.35 |
| 7 | Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended) | - | - | - | - | - | - |
| 8 | Earnings Per Share (of Rs.10/- each) (Not Annualised): | | | | | | |
| | a) Basic | (1.33) | (1.65) | (0.81) | (2.98) | (1.20) | (2.86) |
| | b) Diluted | (1.33) | (1.65) | (0.78) | (2.98) | (1.15) | (2.86) |

1. The above results have been reviewed by the Audit committee and approved by the Board of Directors at its meeting held on 7th November, 2025 at Corporate office, Level-1 Plot No B1 and B2, IDA Gandhi Nagar, Balanagar Township Hyderabad
2. The Statutory Auditors of the Company have carried out "Limited Review" of the above unaudited financial results and their Report has been placed before the Board at the said Meeting as required under Regulation 33 of SEBI (LODR) Regulations, 2015.
3. The financial results of the company have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) notified under the companies (Indian Accounting standards) Rules, 2015 as amended by the companies (Indian Accounting standards) (Amendment) rules, 2016.
4. The Entire operations of the Company relate to only one segment i.e Manufacturing of Pharmaceutical Products., Hence, segmental reporting as per IND AS-108 is not made.
5. Total Turnover for the current quarter reported Rs.1430.23 Lakhs compared to Rs.1400.52 for the corresponding quarter of the previous year.
6. The Loss before tax for the current quarter is Rs.643.78 Lakhs compared to Loss Before tax of Rs.277.33 Lakhs for the corresponding quarter of the previous year.
7. Previous period/year figures have been regrouped and rearranged wherever necessary to facilitate comparison.
8. The Company is actively working to complete the identification of its MSME creditors, though a few gaps remain in this process. To facilitate accurate identification, we have requested all suppliers to submit self-declaration forms confirming their MSME status. The Company is currently in the process of collecting these declarations from suppliers to enhance accuracy in reporting.
   Additionally, the Company has yet to implement a bill-to-bill adjustment process, which has posed challenges in preparing a precise aging schedule for its creditors. Addressing these outstanding issues remains a priority, and the Company is committed to achieving full compliance and transparency in its reporting.

By and on behalf of the Board of Directors of
Oxygenta Pharmaceutical Limited
Sd/-
BALASUBBA REDDY MAMILLA
Whole Time Director
DIN:01998852

Place : Hyderabad
Date : 07.11.2025


# డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో సీఎం జన్మదినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, నవంబర్8(నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ



"రేవంత్ రెడ్డి ప్రజల నాయకుడు, తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న సత్యసంధుడైన నాయకుడు. ఆయన ఆరోగ్యం, ఆయుష్షు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాం" అని అన్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపించడం ద్వారా ఈ జన్మదినాన సీఎం రేవంత్ రెడ్డికి నిజమైన బహు మానం అందిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్, నరసింహ, శ్రీకాంత్ గౌడ్, భీంజి, చంద్రమౌళి, నరసమ్మ, బాలకృష్ణ ముదిరాజ్, మల్లేష్, రాజ్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

### స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | లింగంపల్లి రఘుపతిరావ్ & లింగంపల్లి మంగాదేవి / NLAP0072000482/ వరంగల్ | తెలంగాణ, పిన్: 506345, వరంగల్ పి.ఒ. ఘన్‌పూర్ (ములుగు), జిల్లా ములుగు, వెంకటాపూర్ మండలం, వెల్తూరిపల్లి గ్రామంలోని ఖాళీప్రదేశంతో ఆర్.సి.సి. ఇల్లు లోని ఇ.నెం. 4-60/1 లోని 731 చ.గ.ల విస్తీర్ణం యావదాస్తి. | 15-02-2025 & రూ. 12,15,932 /- | 04-11-2025 |

తేది: 09-11-2025, ప్రదేశము: వరంగల్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



BEFORE THE MACT-CUM-VIII ADDL.DISTRICT & SESSIONS JUDGE : RANGA REDDY DISTRICT:AT L.B.NAGAR.
M.V.O.P. No. 418 OF 2025
Between:
Smt Subhadra Behera & another ... Petitioners
AND
Peesari Navpal Reddy & others ... Respondents
Notice to Respondent no.3
Baddam Venkata Ramana Reddy, S/o B. Mohan Reddy, Age: 53 Years, Occ: Business, R/o Villa No.74, Neighbourhood Villas, Gundlapochampally, Medchal Malkajgiri District - 500014, Telangana State.
Please take notice that the above named claim petitioners have filed above claim petition for seeking compensation under M.V.Act for an amount of Rs.80,00,000/- against you and others. The said case is coming up for your appearance and the same is posted to 28-11-2025. So please appear on 28-11-2025 at 10.30 AM before the Hon'ble MACT-cum- VIII Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar, either in person or through an advocate failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE COURT//
P. VENKATESWARLU
Advocate
H.No. 1-5-1005,Old Maruthinagar, Beside Fruit Market, Hyderabad-500035.
Mobile No. 9849197791.


# సమీకృత మార్కెట్ వినియోగంలోకి తెచ్చేదెన్నడు..?

**ప్రారంభోత్సవం చేసి రెండేళ్లు.. మరి పట్టించుకోరెందుకు..!**
**మార్కెట్ లేక ప్రజలకు అసౌకర్యం.. ప్రభుత్వానికి రాని ఆదాయం**






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) :** ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో మార్కెట్ సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని హంగులతో అత్యాధునిక వసతులతో సమీకృత మార్కెట్ ను నిర్మించి ప్రారంభోత్సవం చేసిన దాన్ని వినియోగంలోకి తేవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం చెందారు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు సమీకృత మార్కెట్ పరిస్థితి ఏర్పడింది. వనపర్తి జిల్లా కేంద్రం లోని పాత గంజిలో నూతనంగా అత్యాధునిక వసతులతో సమీకృత మార్కెట్ ను నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిర్ణయించారు. ప్రభుత్వం నుండి రూ.19 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తయితే వనపర్తి పట్టణంలో ఉన్న ప్రజలందరూ కూరగాయలు, చేపలు, మాంసం, బ్యాంకు సేవలు, ఫంక్షన్లు, సూపర్ మార్కెట్, కమర్షియల్ షాపుల్లో షాపింగ్ చేసుకుంటారని దీంతో ప్రజలకు సౌకర్యం ఏర్పడుతుందని భావించారు. వెంటబడి పనులు పూర్తి చేయించారు. 29-09- 2023న అప్పటి రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమీకృత మార్కెట్‌ను ప్రారంభోత్సవం చేయించారు. మార్కెట్ ప్రారంభోత్సవం చేసి రెండేళ్లు గడిచిన పాలకులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సమీకృత మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచన చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సమీకృత మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ లో నిర్మాణం చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్లో 38 షాపులు, ఒక బ్యాంకు, ఒక సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఫ్లోర్లో 49 షాపులు, ఒక బకెట్ హాల్ ను ఏర్పాటు చేశారు. ప్రజలు సమీకృత మార్కెట్ కు వస్తే అన్ని వస్తువులు, కూరగాయలు తీసుకొని వెళ్లేందుకు అన్ని వసతులతో నిర్మించారు. పట్టణంలో మార్కెట్లు లేక రోడ్లపైనే వ్యాపారస్తులు కూరగాయలు, మాంసం, చేపలు విక్రయిస్తున్నారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతోపాటు వ్యర్థాలతో దుర్వాసన, దుమ్ము, ధూళితో రోగాల బారిన పడే అవకాశం ఉంది. పట్టణ నడిబొడ్డున సమీకృత మార్కెట్ ప్రారంభోత్సవం చేయడంతో ఎప్పుడూ వినియోగంలోకి తెస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. సమీకృత మార్కెట్ లో షాపులకు డిపాజిట్, అద్దెలు మార్కెట్ కమిటీ నిర్ణయించి బ్యానర్ ఏర్పాటు చేశారు. షాపులు తీసుకోవాలని టెండర్లు పిలిచిన ఎవరు కూడా టెండర్లు వేసేందుకు ముందుకు రాలేదు. దీనికి కారణం షాపులకు అద్దెలు, డిపాజిట్లు ఎక్కువ రేట్లు పెట్టారని, వ్యాపారస్తులు ఎవరు కూడా షాపులు తీసుకునేందుకు ముందుకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. రెండేళ్లుగా వినియోగంలోకి తేకుండా సమీకృత మార్కెట్ ను వదిలివేయడంతో ఆ ప్రాంతంలో వాహనాలను నిలుపుతున్నారని, రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశం ఉందని, దీంతో పాటు భవనం శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్ని హంగులతో నిర్మించి సిద్ధంగా ఉంచిన మార్కెట్ ను అద్దెలు, డిపాజిట్లు తగ్గించి వినియోగంలోకి తీసుకురావాలన్న ఆలోచన అధికారులకు గాని ప్రజా ప్రతినిధులకు గాని ఎందుకు ఉండడం లేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమీకృత మార్కెట్ ను వినియోగంలోకి తేకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడుతుంది. పట్టణంలో ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే సమీకృత మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ను వివరణ కోరగా సమీకృత మార్కెట్లో అద్దెలు, డిపాజిట్లు ఎక్కువగా నిర్ణయించడంతో వ్యాపారస్తులు షాపులు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. దీనికోసం అద్దెలు, డిపాజిట్లు తగ్గించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక పంపామని అన్నారు. అద్దెలు, డిపాజిట్లు ప్రభుత్వం తగ్గించి పంపితే వెంటనే టెండర్లు పిలిచి షాపులు వ్యాపారస్తులకు కేటాయిస్తామని చెప్పారు.

# మత్తు టాబ్లెట్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**డీఎస్పీ రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ నవంబర్8 (నినాదం) :** మత్తు ట్యాబ్లెట్లను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశే ఖర్ రాజు తెలిపారు. శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు ఇలా తెలిపారు. మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీస్ ఈదులు గుడా చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమాదాస్పదంగా కనిపించిన మచ్చ నవీన్,నక్క మహేష్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి మత్తుకు వినియో గించే టాబ్లెట్ లను గుర్తించడం జరిగిందన్నారు. మత్తుకు వినియోగించే స్పాస్మో ప్రాక్సివోన్ ప్లస్ అనే టాబ్లెట్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కారంపూడి నుంచి వీరభద్ర మెడికల్ అండ్ ఫాన్సీ స్టోర్లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. మెడికల్ షాప్ యాజమాని శెట్టి హనుమంతరావు ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అధిక లాభార్జన కోసం ఈ టాబ్లెట్లను విక్రయించడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్క స్ట్రిప్ లో 8 టాబ్లెట్లు ఉండగా వాటిని 150 రూపాయలకు విక్రయించినట్లు విచారణలో తేలింది అన్నారు. మొత్తం వారి వద్ద నుంచి 288 టాబ్లెట్లను స్వాధీనం చేసుకో వడం జరిగిందని జరిగిందని తెలిపారు. మెడికల్ షాప్ యాజమాని శెట్టి జయరామచంద్ర ప్రసాద్ పరారీ లో ఉన్నాడని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కేసులు చేదించిన మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ నాగభూషణం రావు, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్ వీరబాబు నరసింహ ప్రసాద్ శ్రీను హుస్సేన్ లను డీఎస్పీ వారిని అభినందించారు .

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్7(నినాదం) :** కొత్తగూడెం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ మొయినఉద్దీన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం గౌస్ మాట్లాడుతూ.. సోనియా గాంధీ, మల్లికార్జున్ కార్గే, రాహుల్ గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమంలో, అభివృద్ధిలో విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మోతుకూరి ధర్మరావు, టిపిసిసి సభ్యులు, టి పి సి సి సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు జేబీ శౌరి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఏలూరి కోటేశ్వరరావు, చుంచుపల్లి మండల పార్టీ కన్వీనర్, ఐఎన్టియూసి జిల్లా నాయకులు పెగడ బిక్షపతి, 29వ వార్డు మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరిపేట మాజీ ఎంపీటీసీ కసనాబోయిన భద్రం, పట్టణ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ దావూద్, పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్, ఏ.ఎస్.జె జిల్లా ప్రెసిడెంట్ షేక్ కరీం ఖాదిరి, మైనార్టీ నాయకులు ఫేక్ నిస్సార్, ఓబీసి పట్టణ చైర్మన్ గాండ్ల సురేష్, జిల్లా ఓబీసీ కన్వీనర్ కుప్పారపు నరసింహారావు, ఐఎన్టియూసి నాయకులు సైమన్, ఐఎన్టియూసి కాంగ్రెస్ నాయకులు మోర రమేష్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**కల్వకుర్తి, నవంబర్ 8 (నినాదం) :** తమ భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు శనివారం వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన రైతులు డేరంగుల సత్యనారాయణ, వెంకటయ్య, సాలయ్య, సత్తయ్య, యాద య్య, యాదమ్మ, చిన్న జంగయ్య లు మాట్లాడుతూ వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోనిపల్లి శివారుకు చెందిన 237 సర్వేనెంబర్లో గల 10 ఎకరాల 6 గంటల భూములను తరతరలుగా మా తాత కాలం నుంచి మాకు సంక్రమించిన భూములపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రికార్డులలో తరతరాలుగా మా పేర్లే ఉన్నాయి.మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ఇతర గ్రామాలకు చెందిన మరి కొద్ది మంది వ్యక్తులు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించి తరతరాలుగా సాగు చేసుకుంటున్న మా భూములను దౌర్జన్యంగా ఆక్రమించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి చుట్టూ కడీలతో కంచె ఏర్పాటు చేసుకున్నాం. కంచెను ధ్వంసం చేసి, మా భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ,మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి మా భూములకు, మాకు రక్షణ కల్పించాలని కోరారు. మా భూములను దౌర్జన్యంగా, అక్రమంగా ఆక్రమించాలని ప్రయత్నిస్తే అందరం కలిసి ఆత్మ హత్య చేసుకుంటామని తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో నాలుగు స్తంభాలాట

**తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) :** తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువ తకు ప్రాధాన్యత కల్పిస్తు న్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు శనివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారన్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుంది అన్నారు. అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలన్నారు.రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఐఎస్ కూనపరెడ్డి హరిప్రసాద్, ఆఫీసర్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 28 డివిజన్లో నూతన కరెంటు స్తంభాలు ఏర్పాటు



**ఖమ్మం, నవంబర్ 08(నినాదం):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని28 డివిజన్లో నూతనంగా కరెంటు స్తంభాలును శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న మాట్లాడుతూ మా డివిజన్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని స్థానిక శాసన సభ్యులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని అన్నారు. విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ శాఖ అధికారులకు మంత్రి ఆదేశాలు జారి చేయడం జరిగిందని అన్నా రు. డివిజన్లో పరిధిలోని కుమ్మరి బజార్లో ప్రమా దంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలు తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను అధికారులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. నూతన స్తంభాలు ఏర్పాటుకు సహకరించిన ఖమ్మం మేయర్, కమిషనర్ తో పాటు విద్యుత్ అధికారులకు మా డివిజన్ ప్రజల తరపున వారికి ధన్యవాదాలు అని అన్నారు. ఈకార్యక్రమంలో 28 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అభాగ్యులను అక్కున చేర్చుకున్న సఖి కేంద్రం





**కల్వకుర్తి, నవంబర్ 8 (నినాదం) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన కప్పేర లక్ష్మి(30) భర్త రాములు చనిపోవడంతో ముగ్గురు చిన్న పిల్లలు అనూష(4) కాసీం (3) కన్నయ్య (1)తో పాటు అనాథగా మిగిలిపోయింది. భర్త చనిపోవడంతో ఆదేరువు లేక దిక్కు తోచ్చని స్థితిలో ఉండడానికి ఇల్లు లేక కల్వకుర్తి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో దినావస్థలో తిరుగుతుంటే కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ గమనించి శనివారం నాగర్ కర్నూల్ జిల్లా సఖి కేంద్రానికి తెలియజేయడంతో సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ టీ.సరిత, సిబ్బందితో వచ్చి తల్లి లక్ష్మికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లితోపాటు ముగ్గురు చిన్నారులని జిల్లా సఖి కేంద్రానికి తరలించాడం జరిగింది. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన సఖి కేంద్రానికి బాబిదేవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆ బాగ్యులను సఖి కేంద్రం ఆదరించాడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.



# 23న మెగా హెల్త్ క్యాంప్

**హైదరాబాద్ అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు**

**జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్**

**మెగా హెల్త్ క్యాంపు బ్రోచర్ ఆవిష్కరణ**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్7 (నినాదం) :** ఈ నెల 23న ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ హైదరాబాద్ అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేశామని, జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ కోరారు. శనివారం ఉదయ 11:00 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయము లక్ష్మీదేవిపల్లి నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ అగస్త్య హాస్పటల్ సహకారంతో నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంపు బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారా రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజలందరూ ఈ మెగా హెల్త్ క్యాంపునకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ క్యాంప్ నందు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు ఈ క్యాంపులో పాల్గొననున్నారని తెలిపారు. ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు రానున్నారని, అంతేకాకుండా వైద్యులు సూచనల మేరకు 2డి ఇకో, బి.ఎమ్.డి, ఈ.సి.జి, ఎక్స్ రే, షుగర్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నారని తెలిపారు. ఈ క్యాంప్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నామని, జిల్లా ప్రజలు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యెలుగూరి నగేష్ కుమార్,శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, పల్లెర్ల చంద్రశేఖర్, కోదుమూరి కోటేశ్వరరావు, కూర శ్రీధర్, కోదుమూరి భాను ప్రకాష్, దారా ధీరజ్, నరేంద్రుల హేమంత్, తెల్లాకుల డైమండ్ రావు, కోదుమూరి సురేష్, గునిపాటి సుధాకర్, బిక్కుమల్ల శ్రీనివాస్, వేమిశెట్టి శ్రీనివాస్, నరేంద్రుల రిషి కుమార్, వెచ్చా శ్రీరాములు, గెల్లా జగన్నాధం, కొయ్యాడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు



**మణుగూరు నవంబర్ 8 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రేణుక చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకులు కట్ చేసి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన ఉత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. వారు వారి పిల్లలు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల పై ఎగిసిన కెరటం లాగా దూసుకుపోయిన రేవంత్ రెడ్డి రాజకీయ చానికుడని పేర్కొన్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను ఉక్కు సంకల్పంతో వెన్నంటి ఉండి నడిపించిన నాయకుడు, రాష్ట్రంలో ఇప్పటివరకు పాలించిన నాయకుల అహంకార పాలనను అంతం చేసి నేడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన రథసారధి గౌర వ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకులు రాలు ఎండి షబానా, కన్నాపురం వసంత, డేరంగుల సుజాత, రెడ్డబోయిన రేణుక, కన్నాపురం శైలజ, డాకూరి సౌజన్య, బాడీస పార్వతి, మాధవరెడ్డి, ఆకారపు వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో సీఎం జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 08 (నినాదం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఖమ్మం మరియు కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాల యాల్లో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందని,ప్రజల అవసరాలకు ప్రాధాన్య తనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కూసు మంచి క్యాంపు కార్యాలయం లో ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఇళ్లులేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలు అని భీమిరెడ్డి తెలిపారు. పాలేరు, ఖమ్మం, కూసుమంచి తిరుమలయపాలెం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగు లేటి అభిమానులు ఈ కార్యక్రమా ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గన్ని సంచుల సరఫరా వేగవంతం

**48 గంటల్లో కేంద్రాలకు చేరవేత**

**జిల్లాలో ఎక్కడా గన్ని సంచుల కొరత లేదని అదనపు కలెక్టర్ పీ.శ్రీనివాస రెడ్డి స్పష్టం**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) :** ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల నుంచి ప్రతిపాదనలు అందిన 48 గంటలలోపే గన్ని సంచుల సరఫరా పూర్తవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కె టింగ్ సీజన్ 2025లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు తదితర అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు అవసరాలకే గన్ని సంచులు పంపిణీ చేయాలని, రైతుల ఇళ్లకు సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ పూర్తి అయిందని,గన్ని సంచుల కోసం ఇండెంట్ పెట్టిన 48 గంటల లోపే సరఫరా పూర్తవుతోందని, జిల్లాలో ఎక్కడా గన్ని సంచుల కొరత లేదని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## అభయ హస్తం కాలనీలో సీఎం జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) :** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ ల ఆధ్వర్యంలో నర్మదా బాణా శివలింగం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ల ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం పాదయాత్ర నిర్వహించి, కాంగ్రెస్ పార్టీని అధికార పార్టీగా మార్చిన ఘనత రేవంత్ రెడ్డికి చెందుతుంది అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల సంక్షే మం కోసం ప్రవేశపెట్టిన పథకాలకు అభయహస్తం అని పెట్టడం వల్ల, ఆయన స్ఫూర్తితోనే నిజామాబాద్ నగరంలో నివాస ప్రాంతానికి అభయహస్తం కాలనీ అని నామకరణం చేసుకోవడం జరిగింది అని అన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాకుండా, సన్న బియ్యంతో ప్రజలకు కడుపు నింపుతున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, 500 కే సబ్సిడీ సిలిండర్, ఇలాంటి పథకాలు అమలు చేయడంవల్ల పేద ప్రజలపై ఆర్థిక భారం తగ్గిందని అన్నారు. రేవంత్ రెడ్డి ఆయు ఆరోగ్యాలతో, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందే విధంగా వర్ధిల్లాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ, అభయ హస్తం కాలోని నాయకులు రాజారాం తిమ్మయ్య, జమీర్, సునీత, షబానా, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఎన్నికల ప్రచారం



**ఖమ్మం, నవంబర్08(నినాదం):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై గల్లీగల్లీ తిరుగు తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ రవిచంద్ర తాను ఇంచార్జీగా వ్యవహరిస్తున్న యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహా నగర్, యూసఫ్ గూడ బస్తీ,ప్రగతి నగర్, కృష్ణానగర్ తదితర చోట్ల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ బి ఆర్ ఎస్ అభివృద్ధి నాయంటే సునీత గెలుపు కోసం విస్తృత ప్రచారం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రి తుమ్మల ప్రచారం



**ఖమ్మం, నవంబర్8 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ ఫ్రీబ్జి టవర్స్ వారు, మరియు ఇంజినీర్స్ కాలనీ ఎంఐఎం పార్టీ స్థానిక కార్యాలయం వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎన్నిక గెలుపు కోసం వారికి దిశ నిర్దేశం చేశారు.

## మొద్దులగూడెంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**దమ్మపేట, నవంబర్ 8(నినాదం):** మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొద్దులగూడెం, నాయుడు పేట, తాడి సుబ్బన్న గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# గౌతమి స్కూల్లో వందేమాతరం గీతాలాపన

**స్వాతంత్ర్య పోరాటంలో స్ఫూర్తిని నింపిన జాతీయ గేయం**





**పాలేరు, నవంబర్8 (నినాదం) :** నేలకొండపల్లి : గౌతమ్ హై స్కూల్ శుక్రవారం జరిగిన, కార్యక్రమములో ఎస్సై పి సంతోష్ పాల్గొనడం జరిగినది.వందేమాతరం మన జాతీయ గీతం రచించి 150, సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రం లోని గౌతమి హైస్కూల్లో విద్యార్థులు విద్యార్థినీలు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై పి సంతోష్ హాజరై ప్రసంగిస్తూ,ఏడాది పొడుగునా జరిగే వందేమాతరం జాతీయ గేయం 150 వ స్మారక ఉత్సవాలను శుక్రవారం గౌతమి హైస్కూల్లో ప్రారంభించారు. నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ మట్లాడుతూ,వందేమాతరం కేవలం ఒక మాట మాత్రమే కాదు అది ఒక మంత్రం ఒక శక్తి ఒక స్వప్నం పవిత్ర సంకల్పం అని ఎస్సై సంతోష్ వ్యాఖ్యానించారు ఈ సామూహిక గేయాలపన వర్ణతీతమైన అద్భుతమైన అనుభవమని వర్ణిస్తూ.ఓకే లయ స్వరము భావంతో గేయాలపన హృదయాన్ని కట్టిపడేసింది అని అన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా నవంబర్ 7 వ తేదీ,చరిత్మాత్మక రోజు అని ఎస్సై సంతోష్ వ్యాఖ్యానిం చారు.స్మారక ఉత్సవాల ప్రారంభ దృశ్యాలను పంచుకుంటూ దేశం కోసం పోరాడేందుకు తరతరాలను ప్రేరేపించిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి అని అన్నారు. జాతీయ గేయం గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపినాటి స్వాతంత్ర సమరంలో చైతన్యాన్ని నింపి స్ఫూర్తి రగిలించిందని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని కలిగి కష్టించి విద్య అభ్యాసం కొనసాగించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తూ సమాజంలో సైబర్ క్రైమ్ యాంటీ డ్రగ్స్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని అటువంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ కనపర్తి నాగేశ్వరావు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు సిబ్బంది స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరు ప్రజాభవన్లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు




**మణుగూరు నవంబర్ 8 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సీఎం యనముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ప్రజాభవన్లో ఘనంగా శనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కేకు కట్ చేసి కార్యకర్తలు అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధన పాల నుంచి విముక్తి కలిగించిన ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. దొరల పాలన దొరల రాజ్యం అహంకార పాలన నుంచి ప్రజలను ప్రజాపాలన వైపు మళ్ళించిన ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో కుంటుబడిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ గాడిలో పెట్టడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. పేదలకు తెల్ల రేషన్ కార్డులు, నిరుపేదలకు ఆసరా పెన్షన్లు, వంట గ్యాస్ ఉచిత సరఫరా, 200 యూనిట్లు ఉచితం, విద్యుత్తి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రజా పాలనను ప్రజల అభిప్రాయాల అనుకూలంగా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయుష్ పోసుకొని వారు వారి కుటుంబ సభ్యులు క్షేమంగా గడపాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. మండల అధ్యక్షుడు పీరి నాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ, కూచిపూడి బాబు, తరుణ్ రెడ్డి, గాండ్ల సురేష్ ఐ ఎన్ టి సి నాయకులు కృష్ణంరాజు, పాలమూరు రాజు, తుడుపూడి శ్రీను ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

**కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు**

**22,330 మందికి ఉపాధి కల్పన**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

**పలు పరిశ్రమలకు శంకుస్థాపన**

**వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**





**అమరావతి, నవంబర్8(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## కాకినాడ జిల్లాలో కారు బీభత్సం

**ముగ్గురు మృతి, చిన్నారులకు గాయాలు**


**కాకినాడ, నవంబర్8(నినాదం):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీనికి సంబంధించి స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం అన్నవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపునకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో అదుపుతప్పిన ఆ కారు హైవే బస్ స్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకుపోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకును, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. దీంతో సోమవరం గ్రామానికి చెందిన మొర్ల అనందరావు (60) మొర్ల కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన బొప్పాయి కాయలు అమ్ముకునే కాకాడ రాజు (60) మృతి చెందారు. అలాగే బస్సు కోసం వేచి చూస్తున్న కొంప్రు చైతన్య, చీపురుపల్లి ప్రవంతి, బత్తిన భద్రరావు తీవ్రగాయాలు కాగా, మరో నలుగురుకి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రు చేరుకుని క్షతగాత్రులను ప్రత్తిపాడు ఆసుపత్రికి పంపించారు. మెరుగైన వైద్యం అందించాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు.

## భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

**పూర్తి చేసేది కూడా తామే**

**భక్త కనకదాసు జయంతిలో మంత్రి లోకేశ్**





**అనంతపురం, నవంబర్8(నినాదం):** భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కళ్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి సవిత తనతో పోట్లాడుతుంటారని.. బీపీ బిల్లలు వేసుకోమని చెప్పానన్నారు. ఆమె శాఖ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. నవంబర్ 8న భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. కర్ణాటకలోని బాడా గ్రామంలో 1509లో జన్మించిన భక్త కనకదాస అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్నతనం నుంచే శ్రీకృష్ణుడికి పరమ భక్తుడు. సాధారణ ప్రజలకూ అర్థమయ్యేలా ఎన్నో కీర్తనలు, గ్రంథాలను రాశారు. తన జీవితాన్ని శ్రీ కృష్ణ పరమాత్మ సేవకు వినియోగించారు. ఈయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి కర్ణాటక ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తుంది. కురబలు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలోనూ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు.

## వైఎస్ వివేకానంద హత్య కేసులో కీలకమలుపు

**ఇద్దరు పోలీసు అధికారులపై కేసు నమోదు**

**అమరావతి, నవంబర్8(నినాదం):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి వివేకా కుమార్తె వైఎస్ సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై తప్పుడు కేసులు నమోదు చేయించిన ఇద్దరు పోలీసు అధికారులపై పులివెందుల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డి అనే ఇద్దరిపై ఈ కేసులు నమోదయ్యాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు వెలువడిన తర్వాత కేసులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసు 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో జరిగింది. ఆయన ఇంట్లోనే మృతదేహం కనుగొన్నారు. ఈ కేసు సీబీఐకి హైకోర్టు అప్పగించింది. విచారణ సమయంలో ఆరోపణలు, సాక్షుల మరణాలు, తప్పుడు కేసులు చాలా వచ్చాయి 2019-2021 మధ్య, వివేకా హత్య కేసు దర్యాప్తులో సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై రాజేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి నేతృత్వంలో తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపణ. ఇవి కేసు దర్యాప్తును ప్రభావితం చేయడానికి, సాక్షులను బెదిరించడానికి ఉద్దేశించినవని ఆరోపణలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఇటీవల వివేకా కేసు ట్రాన్స్‌ఫర్, మరిన్ని దర్యాప్తులపై తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా, తప్పుడు కేసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొత్తం 22 మంది సాక్షుల విచారణలో ఈ అధికారుల పాత్ర బయటపడినట్లుగా తెలుస్తోంది. పులివెందుల పోలీసులు శుక్రవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఇది %బ్రాజ% సెక్షన్లు 211 (తప్పుడు కేసు నమోదు), 506 (బెదిరింపు) కింద కేసు రిజిస్టర్ చేశారు. సీబీఐ వివేకా హత్య కేసులో దూకుడుగా దర్యాప్తు చేస్తున్న సమయంలో వివేకా పీఏ కృష్ణారెడ్డి తనను వైఎస్ సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితోపాటు సీబీఐ ఎస్పీ రాంసింగ్ బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంసింగ్ తప్పుడు వాంగ్మూలం ఇవ్వాలని అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చెప్పాలని బెదిరించారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ సంచలనాత్మకమైన హత్య కేసులో దర్యాప్తు జరుపుతున్న అధికారిపై నేరుగా రివర్స్ లో పోలీసులు కేసు పెట్టడం అప్పట్లోనే కలకలం రేపింది. అప్పటి ప్రభుత్వం వివేకా కేసులోసీబీఐపై ఆరోపణలు చేస్తూ రావడతో .. విచారణకు సహకరించలేదని తేలిపోయింది. సీబీఐని తప్పు పట్టడానికి, విచారణను స్లో చేయడానికి ఈ తప్పుడు కేసుల వ్యూహం ఎంచుకున్నారని అనుమానిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆ కేసులన్నీక్వాష్ చేసి.. తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఇప్పుడు కేసులు నమోదు చేశారు. ఒకరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరొకరు సర్వీసులో ఉన్నారు. ఆ అధికారిని సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

**కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం**

**ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు**

**అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక**

**అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**



**అమరావతి, నవంబర్8(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్ధరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు. అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు. ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

## ఎమ్మెల్యేలు సరిగ్గా పనిచేయడం లేదు

**48 మంది ఎమ్మెల్యేలలో నిర్లక్ష్యం**

**ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధ**

**విననివారికి నోటీసులు జారీ చేస్తాం**

**పెన్షన్ల పంపిణీకీ దూరం ఉంటున్నారు**

**పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తాం**

**ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు సీరియస్**



**అమరావతి, నవంబర్8(నినాదం):** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

## ఐదేళ్ల అడ్డగోలు దోపిడీని ప్రశ్నిస్తూనే ఉంటా

**ఎన్ని విమర్శలు చేసినా ఊరుకునేది లేదు**

**బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హెచ్చరిక**



**విజయవాడ, నవంబర్8(నినాదం):** వైకాపా నాయకులు జగన్ మెప్పు కోసం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. విజయవాడలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధిని ఓర్చుకోలేని జగన్.. రాష్ట్రం, ప్రజలపై కుట్రలు చేస్తున్నారు. వైకాపా అంతరించిపోయే పార్టీ.. అందుకే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ధైర్యం ఉంటే చర్చకు రండి. వైకాపా నాయకులు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోలేరు. వివేకా హత్య కేసులో దోషులను జగన్ వెనకేసుకొస్తున్నారని ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. గత ఐదేళ్లలో వైసిపి అడ్డగోలుగా దోచుకున్న అవినీతి వ్యవహారాన్ని మొత్తాన్ని బయటపెడుతానంటూ ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు. టైంపాస్ రాజకీయాలు చేయనని.. రాష్ట్రం, ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్‌పై ఆదినారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతిపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడానని.. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, మోసాలను, దోపిడీని ప్రస్తావించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు తనపైన వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా వేదికగా తనపై అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ మెప్పు పొందేందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. అనవసరంగా, అన్యాయంగా, వ్యక్తిగతంగా విమర్శలు చేశారన్నారు. తనపై అనవసరంగా నోరు పారేసుకున్న నాయకులకు తప్పకుండా సమాధానం చెబుతానని వార్నింగ్ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమిలో అభివృద్ధి జరుగు తుందనేది వాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాని మోడీ సహకారంతో ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. దేశంలో ఉన్న పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లు రాయలసీమకు కూడా అందిస్తున్నారని తెలిపారు. మోడీ సహకారం, చంద్రబాబు పట్టుదల వల్ల అనేక ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అమరావతి, విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్‌ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అనేది వాస్తవమని తెలిపారు. ఇటువంటి అభివృద్ధిని ఓర్చుకోలేని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం మీద, ప్రజలపైన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని.. వైసీపీ అన్యాయాలు, అక్రమాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. వైసీపీ అంతరించిపోయే పార్టీ అని అందుకే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుప్పం నియోజకవర్గం పరిశ్రమల గేట్‌వేగా మారింది

**• ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

**అమరావతి, నవంబర్8(నినాదం):** ప్రపంచ ప్రఖ్యాత యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని, అందుకు కుప్పం నియోజకవర్గం గేట్‌వేగా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని ఆమె కొనియాడారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అనురాధ అభివర్ణించారు. అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇకపై కుప్పం నుంచే సరఫరా అవుతుందని ఆమె ప్రకటించారు. ఇందుకోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 613 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించడంతో పాటు, లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి అనుబంధ రంగాల్లో వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో భాగమైందని, దానికి కుప్పం ప్రవేశ ద్వారంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ గత 16 నెలలుగా దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. ఆయన అవిశ్రాంత కృషితో ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించగలిగారని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని అనురాధ తీవ్రంగా విమర్శించారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, గంజాయి, కిడ్నాప్‌లు, అత్యాచారాలతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

## బీహార్‌లో ఎన్డీఏ తరపున నారా లోకేష్ ప్రచారం

**అమరావతి, నవంబర్8(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు. బీహార్‌లో 243 నియోజకవర్గాలకు రెండు దశల్లో జరుగుతున్న ఎన్నికల్లో మొదటి దశ నవంబర్ 6న పూర్తి అయ్యింది. రెండో దశలో 122 నియోజకవర్గాలకు పోలింగ్ నవంబర్ 11న జరగనుంది. తొమ్మిదో తేదీ అంటే ఆదివారం సాయంత్రం ప్రచారం ముగుస్తుంది. ఈ సమయంలో నారా లోకేష్ చివరి రెండు రోజులు బీహార్ లో ప్రచారంచేయాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం రెండు సమావేశాల్లో పాల్గొంటారు. ఆదివారం పట్నాలో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఎన్డీఏ పార్టీలు యువతకు ఉద్యోగాల కల్పన, ఉపాధి విషయంలో ఎక్కువ భరోసా ఇవ్వాలనుకుంటున్నారు. యువకులు తాము వలస పోకుండా బీహార్ లోనే ఉండేలా ఉద్యోగాలు చేసుకోవాలనుకుంటున్నారు. ఏపీకి పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు నారా లోకేష్ చేస్తున్న కృషి, గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఆయనకు వచ్చిన ప్రచారం బీహార్ యూత్ లో నమ్మకం కలిగించిందని అంటున్నారు. అందుకే నారా లోకేష్ తో.. ఎన్డీఏ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఘనంగా సృష్టిస్తుందని చెప్పించాలని భావించినట్లుగా తెలుస్తోంది. నిజానికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు ఉత్తరాదిన మంచి గుర్తింపు ఉంది. సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉండటమే కాకుండా.. అభివృద్ధి రాజకీయాలకు పెద్దపీట వేస్తారని హిందీ ప్రజల్లో చంద్రబాబుకు పేరుంది. అందుకే గతంలో పలు చోట్ల ఇతర పార్టీల కోసం ప్రచారం చేశారు కూడా.

# ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !

సంపాదకీయం

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఎపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృథా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్ప నిజంగానే వారిని ఉద్ధరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది.గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళ్లు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నపుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం వ్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్టల్ల దుస్తజతి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చుతున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఎ.ఎన్.ఎంలు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నిజానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందివ్వాలి. తద్వారా సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలి. బడులు లేక, ఉన్నాబడుల్లో టీచర్లు లేక, అసంపూర్ణ భవనాలు, చాలీచాలని వసతులు ఎక్కడికి వెళ్లినా దర్శనమిస్తున్నాయి. తాగునీటిది పెద్ద సమస్య. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పిల్లలు రోగాల బారినపడి పిట్టల్లా రాలిపోవడం చూస్తున్నాం. విషజ్వరాలు, పచ్చకామెర్లు, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ రంగంపై నిర్లక్ష్యం తగదు. ఎప్పటికప్పుడు మౌలిక వసతులు కల్పించే విషయంలో బ్జడెట్ కేటాయింపులు పెంచాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, మరమ్మతులు, వైద్య అవసరాలు, పోషక విలువలతో కూడిన మెనూ చార్జీల పెంపునకు నిధులు వుండాలి. పేదరికం, దోపిడీ, వెనుకబాటుతనం నుండి విముక్తి జరగాలంటే హాస్టళ్లను బలోపేతం చేయాలి. పాఠశాలలకు ఆయా హాస్టళ్లను అటాచ్ చేయాలి. ప్రత్యేకించి నిధులు పెంచాలి. అప్పుడే పేదలకు విద్య అందుతుంది.

# గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి: సంపూర్ణ మద్దతు ప్రకటించిన ట్రంప్



న్యూయార్క్,నవంబర్8(నినాదం): ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహియో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన నిజాయితీ గల వ్యక్తి అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్ కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహియోలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్ పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యహంకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది. వివేక్ పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక (ట్రూత్ సోషల్)లో ఈ పోస్టు పెట్టారు. 'నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం' అని ప్రశంసలు కురిపించారు. ఒహియో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. 'మా రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు' అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు. ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అమెండ్‌మెంట్‌కు (తుపాకీ కలిగి ఉండే హక్కు) రక్షణగా నిలుస్తారని కూడా ట్రంప్ చెప్పారు. అమెరికన్లను వివేక్ ఎప్పుడూ నిరాశ పరచరని హామీ ఇచ్చారు. ఒహియోకు అద్భుత గవర్నర్‌గా వివేక్ నిలుస్తారని తాను స్వయంగా హామీ ఇస్తున్నానని అన్నారు.

## దేశభక్తి, సేవా స్ఫూర్తికి ఆదర్శం అన్నపూర్ణా దేవి



భారత స్వాతంత్ర్య సమరంలో అజరామరమైన పాత్ర పోషించిన తేజోమయ వ్యక్తి మాగంటి అన్నపూర్ణాదేవి. ఆమె స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలు, సమాజ సేవా కార్యక్రమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. కేవలం 27 ఏళ్ల వయసులోనే ఈమె మరణించినా, ఆమె దేశభక్తి, సేవా స్ఫూర్తి భారతీయ సమాజానికి ఓ చక్కని ఆదర్శం.

తొలి జీవితము స్ఫూర్తి

అన్నపూర్ణాదేవి 1900లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు బ్రహ్మ సమాజ సిద్ధాంతాలను అనుసరించేవారు. చిన్నప్పటి నుంచే దేశభక్తి, సమాజ సేవ అనే గుణాలు ఆమెలో అలవడ్డాయి. గాంధీజీ ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే సంకల్పం కలిగింది.

స్వాతంత్ర్య సమరంలో పాత్ర

అన్నపూర్ణాదేవి స్వాతంత్ర్య సమరంలో ముఖ్యంగా ఈ విధాలుగా తన పాత్ర పోషించారు:

**ఖద్దర్ ప్రచారం:** స్వదేశీ ఉద్యమానికి మద్దతుగా ఖద్దర్ వస్త్రాలను ప్రోత్సహిస్తూ, స్వయంగా ఖద్దర్ దుస్తులు ధరిస్తూ ప్రజలలో స్వదేశీ ఆత్మగౌరవాన్ని పెంపొందించారు.

**స్త్రీల సమ్మేళనాలు:** మహిళలను కూడగట్టి సమావేశాలు నిర్వహించి, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేలా ప్రోత్సహించారు. ప్రత్యేకంగా స్త్రీలలో చైతన్యాన్ని కలిగించడంలో ఈ సమావేశాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి.

**గాంధీజీతో సంబంధం:** మహాత్మా గాంధీ గారితో సన్నిహితంగా పని చేశారు. ఆయన ఆదేశాలను అనుసరించి ఎన్నో ఉద్యమాలలో పాల్గొని సేవ చేశారు.

**నిధుల సేకరణ:** కాంగ్రెస్ పార్టీ నిధుల కోసం తన ఆభరణాలు విరాళంగా ఇవ్వడం ద్వారా త్యాగానికి ఆదర్శంగా నిలిచారు. ఇది ఇతరులను స్ఫూర్తి పుచ్చేలా చేసింది.

సమాజ సేవ .. రచయిత్రిగా

అన్నపూర్ణాదేవి కేవలం స్వాతంత్ర్య సమర యోధురాలు మాత్రమే కాదు. సమాజ సేవలోనూ విశేషంగా పాల్గొన్నారు. పేదలకు సహాయం, విద్యా ప్రోత్సాహం వంటి కార్యక్రమాల్లో ముందుండి నిలిచారు. ఆమె రచయిత్రిగా కూడా పలు కథలు, కవితలు రాశారు, వీటిలో ఆమె భావాల్ని, సమాజ పట్ల ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు.

విశేషాలు

**స్త్రీలకు ఆదర్శం:** ఆమె చేసిన సేవలు, త్యాగాలు భారతీయ స్త్రీలందరికీ ఓ స్ఫూర్తిగా నిలిచాయి.

**చిన్న వయసులోనే చేసిన కృషి:** కేవలం 27 ఏళ్ల వయసులోనే సమాజం కోసం ఎంతో చేసారు, ఇది చరిత్రలో ఆమె కీర్తిని నిలిపే అంశం.

**గాంధీజీ మన్ననలు:** మహాత్మా గాంధీ గారి ఆమోదం, ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధం ఆమెను మరింత ప్రాముఖ్యం కలిగిన వ్యక్తిగా నిలిపాయి.

మాగంటి అన్నపూర్ణాదేవి జీవితం భారతీయ స్త్రీలకు, యువతకు ఆదర్శ ప్రాయమైనది. ఆమె చేసిన కృషి, త్యాగం మనం ఎప్పటికీ మరచిపోరాదు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆమె చేసిన కృషి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి, ప్రతి తరం వారికి స్ఫూర్తినిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

### వృద్ధాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన




**న్యూయార్క్,నవంబర్8(నినాదం)::** జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు.

డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డి వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పునాది వేసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించిన తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

## వియత్నాంలో బీభత్సం సృష్టించిన తుపాన్

### వేలాదిగా నేలమట్టం అయిన ఇళ్లు



**న్యూఢిల్లీ,నవంబర్8(నినాదం):** ఫిలిప్పీన్స్ దేశాన్ని అతలాకుతలం చేసిన కాల్మేగీ తుపాను వియత్నాంలో కూడా బీభత్సం సృష్టించింది. గియా లాయ్, డాక్ లక్ ప్రావిన్సుల్లో వేల కొద్దీ ఇళ్లు దెబ్బతిన్నాయి. వాటి పైప్పులు తుపాను గాలులకు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. గంటకు దాదాపు 149 కిలోమీటర్ల వేగంతో భయానక గాలులు వీచడంతో ప్రజలు బెంబేలు పడ్డారు. వియత్నాం ఎదుర్కొన్న భారీ తుపాన్లలో ఇదీ ఒకటని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుపానుతో ఎంత నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. సుమారు 2600 ఇళ్లకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఒక్క గియా లాయ్ ప్రావిన్స్‌లోనే సుమారు 2400 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. 57 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు. డాక్ లాక్ ప్రావిన్స్‌లో ముగ్గురు, గియా లాయ్ ప్రావిన్స్‌లో ఇద్దరు మరణించారు. పొరుగున ఉన్న కాంగ్ ఎన్‌గాయ్ ప్రావిన్స్‌లో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తుపాను బీభత్సానికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చెట్లు నేలకూలడం, విద్యుత్ తీగలు తెగడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. భీకర గాలుల ధాటికి అనేక ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. ఇక కాల్మేగీ కారణంగా ఫిలిప్పీన్స్‌లో దాదాపు 200 మంది మరణించారు. 135 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఈ వారం మొదట్లో ఫిలిప్పీన్స్ తీరాన్ని తాకిన కాల్మేగీ తుపాను ఆ తరువాత వియత్నాంలో బీభత్సం సృష్టించింది. ప్రస్తుతం కాస్త బలహీనపడి పొరుగున ఉన్న కాంబోడియాలో ప్రవేశించింది. అయితే, ఫిలిప్పీన్స్‌కు సమీపంలోని సముద్ర జలాల్లో మరో తుపాను రూపుదిద్దుకుంటుండటంతో దేశ ప్రధాని ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం జాతీయ ఎమ్జెర్జ÷న్సీ ప్రకటించారు. వాతావరణ మార్పుల కారణంగా ఆగ్నేయ ఆసియాలో తుపాన్లు, వరదల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## ప్రాణాలు కాపాడాల్సిన నర్స్ నర్స్ పాపానికి పదిమంది పేషెంట్లు ఔట్



**బెర్లిన్,నవంబర్8(నినాదం):** రోగులకు సేవ చేసే వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది. ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది. 2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది. ఆమెను దోషిగా తేల్చి, జీవిత ఖైదు విధించింది. దీనిపై కోర్టుకు సంబంధించిన అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. ఆమె 15 సంవత్సరాలకే విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ తీర్పుపై పైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.

# నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ' కల సాకారమవుతుందా?

### వసతులు, నిధులు లేక కొట్టుమిట్టాడుతున్న బడులు... 9,800 పోస్టుల భర్తీ కేవలం ఎన్నికల స్టంటా?



రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ-ప్రైమరీ) విస్తరణకు సంబంధించిన తాజా నిర్ణయం విద్యా రంగంలో తీవ్ర చర్చకు, గందరగోళానికి దారితీసింది. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచేందుకు 2026-27 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 4,900 ప్రభుత్వ పాఠశాలల్లో యూకేజీ తరగతులను ప్రారంభించాలనే లక్ష్యం గొప్పగా ఉన్నప్పటికీ, దాని ఆచరణ సాధ్యతపై విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర సందేహాలను వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే నెలకొన్న వసతుల కొరత, ఉపాధ్యాయుల లేమి, నిధుల కొరత వంటి ప్రాథమిక సమస్యలను పరిష్కరించకుండా, ఏకంగా కొత్త తరగతులను ప్రారంభిస్తామనడం కేవలం ఎన్నికల స్టంట్గా భావించడంలో తప్పు లేదనే వాదన బలంగా వినిపిస్తోంది.

శిథిలమైన భవనాలలో ప్రీ-ప్రైమరీ విద్య సాధ్యమేనా?

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల లేమి అనేది ప్రధాన సమస్య. 'మన ఊరు-మన బడి' వంటి ప్రతిష్టాత్మక పథకాల కింద ప్రారంభించిన నిర్మాణ పనులు కూడా నిధులు లేక మధ్యంతరంగా నిలిచిపోయాయి. అనేకచోట్ల పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీసం మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించని ప్రభుత్వం, చిన్నపిల్లలకు ప్రత్యేక వాతావరణం, బోధనా పరికరాలు అవసరమయ్యే యూకేజీ తరగతులను ఎలా నిర్వహిస్తుందని ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల ఆందోళనల ప్రకారం, రాబోయే వర్షాకాలంలో అనేక పాఠశాలల్లో తరగతులు నిర్వహించడానికి కూడా వీలు లేని పరిస్థితులు ఉన్నాయి.

అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఒకే గదిలో రెండు నుంచి మూడు తరగతులు కలిపి నిర్వహిస్తున్నారు. ప్రీ-ప్రైమరీ విద్యలో కీలకమైన ఆటపాటలతో కూడిన బోధన, క్రమశిక్షణతో కూడిన పర్యవేక్షణకు ప్రత్యేక గదులు, వసతులు తప్పనిసరి. ఇలాంటి పరిస్థితుల్లో, కొత్తగా ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించడం అనేది ఇప్పటికే ఉన్న ప్రాథమిక విద్య నాణ్యతను మరింత దిగజార్చడానికి తప్ప ఉపయోగపడదని విద్యా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు శాపంగా మారాయి

ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టుకు అనుకూలమైన ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినా, దానికి అనుగుణంగా శిక్షణ పొందిన టీచర్లు లేకపోవడం విద్యాబోధనకు శాపంగా మారింది. ఈ కారణంగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. కొత్తగా నర్సరీ ,ఎల్కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభించాలంటే, వారికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన, ఆంగ్ల మాధ్యమంలో బోధించగల ఇన్‌స్ట్రక్టర్లు అవసరం.

?వచ్చే జూన్ కల్లా 9,800 మంది ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులను నియమిస్తామన్న ప్రభుత్వ ప్రకటన నమ్మశక్యంగా లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఉపాధ్యాయులు పదవీ విరమణ చేస్తూ ఉండటంతో, ఖాళీ అవుతున్న పోస్టులను సైతం భర్తీ చేయలేని పరిస్థితి ఉంది. అనేక పాఠశాలలు టీచర్లు లేక మూసివేయాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్న తరుణంలో, అదనంగా ఇంత భారీ సంఖ్యలో పోస్టులు సృష్టించడం, వాటిని కేవలం ఆరు నెలల కాలంలో భర్తీ చేయడం అనేది అసాధ్యమైన ప్రక్రియ. ఇది కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, లేదా ఇతర రాజకీయ కారణాల కోసం నిరుద్యోగులను ఆకర్షించేందుకు చేసిన నియామక స్టంట్ తప్ప మరేమీ కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పర్యవేక్షణ లోపం.. పనిచేయని విద్యా కమిటీలు

రాష్ట్రంలో 12,700 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామ పరిపాలన స్తంభించిపోయింది. పాఠశాలల పర్యవేక్షణ, నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సిన విద్యా కమిటీలు స్థానిక సర్పంచులు లేక నిష్క్రియంగా మారాయని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.


ప్రస్తుతం సమగ్ర శిక్షా నిధులతో (250), పీఎం శ్రీ పథకం కింద (112), ప్రభుత్వ పాఠశాలల్లో (1,000) మొత్తం 1,362 బడుల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు (యూకేజీ) నడుస్తున్నాయి. కానీ, ఈ తరగతుల నిర్వహణ, నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేదు. ఇలాంటి బలహీనమైన పాలనా వ్యవస్థలో, మరో 4,900 పాఠశాలల్లో ఈ తరగతులను విస్తరించడం అనేది కేవలం లెక్కల్లో చూపే ప్రణాళికగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

మొత్తం మీద, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పం మంచిదే అయినప్పటికీ, వసతులు, ఉపాధ్యాయుల నియామకం, నిధుల విడుదల, స్థానిక పర్యవేక్షణ వంటి ప్రాథమిక సమస్యలను పరిష్కరించకుండా, కేవలం ప్రకటనలకే పరిమితమైతే, ఈ నర్సరీ ఎల్కేజీ 'యూకేజీ' కల కేవలం గందరగోళాన్ని సృష్టించే ఒక మిథ్యగా మిగిలిపోయే అవకాశం ఉంది.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే కీలక పోరాటం




జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే కీలక కేంద్రంగా మరోసారి ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. హైదరాబాద్ నగర హృదయంలో ఉన్న ఈ నియోజకవర్గం సాంస్కృతిక, వ్యాపార, విద్యా, సినీ వర్గాల సమ్మేళనంగా నిలిచి, సామాజికంగా, ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన వోటర్లను కలిగి ఉంది. ఈ ప్రాంతంలోని ఓటర్లు రాష్ట్ర రాజకీయ దిశను తరచుగా నిర్ధారించే పౌర సమూహంగా గుర్తింపబడ్డారు. అందుకే ప్రతి రాజకీయ పార్టీ ఇక్కడ గెలవడం కేవలం ఓటు విజయంగా కాకుండా, ప్రజాభిప్రాయాన్ని కొలిచే సూచికగా భావిస్తోంది.

2025 జూన్‌లో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ సీటు ఖాళీ అయింది. ఆయన వరుసగా రెండు సార్లు విజయం సాధించి జూబ్లీ హిల్స్ ప్రజలలో విశ్వాసం పొందిన నేత. ఆయన మరణంతో ఏర్పడిన ఉపఎన్నిక ఇప్పుడు తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే పరీక్షగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోపీనాథ్ 80,549 ఓట్లు సాధించి విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ గణాంకాలే ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నికలో మూడు పార్టీల బలహీనతలు, బలాలను సూచిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సీటు కోసం కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి , భారతీయ జనతా పార్టీ మధ్య త్రిపాక్ష పోటీ కొనసాగుతోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ప్రభుత్వ ప్రజాదరణను నిలబెటుకునే పోరాటంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, హైదరాబాదు భవిష్యత్తు వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. మహిళా వోటర్లు, మైనారిటీలు, ఉద్యోగ వర్గం, మధ్యతరగతి వర్గాలు కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాన వర్గాలు. ప్రభుత్వ పథకాలు "ఇంటి దాకా చేరాయి" అనే సందేశంతో ప్రచారం సాగుతోంది.

బిఆర్ఎస్ పక్షానికి ఈ ఉపఎన్నిక "పార్టీ పునరుజ్జీవన సమరం"గా నిలిచింది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కేడర్‌లో ఏర్పడిన నిస్పృహను తొలగించడానికి, తమ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేసి ప్రజా మద్దతు తిరిగి పొందడానికి పార్టీ బలంగా కసరత్తు చేస్తోంది. కేటీఆర్ నేతృత్వంలోని బృందం మాగంటి గోపీనాథ్ కుటుంబంపై ఉన్న సానుభూతిని కూడా తమవైపు మలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. "మేము చేసిన అభివృద్ధే ప్రజల తీర్పు" అన్న నినాదంతో రోడ్లు, డ్రెయినేజ్, విద్యుత్, నీటి వసతులు, స్మార్ట్ కాలనీలు వంటి ప్రాజెక్టులను గుర్తుచేస్తూ హరీష్ రావు , ఇతర ప్రముఖ నేతలు ప్రచారం చేస్తున్నారు.

భారతీయ జనతా పార్టీకి ఇది నగర రాజకీయాల్లో తమ పునాదిని బలపరచుకునే పరీక్ష. "మార్పు ప్రారంభం జూబ్లీ హిల్స్ నుంచే" అన్న నినాదంతో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేంద్ర వంటి ప్రముఖులు ప్రచార బృందాన్ని బలపరిచారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి స్థానిక వ్యాపార వర్గాల్లో పరిచయం కలిగి ఉండటం పార్టీకి కొంత ప్రయోజనంగా మారవచ్చు. అదనంగా తెలుగుదేశం పరోక్ష మద్దతు కూడా బీజేపీకి ప్రోత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధి, మౌలిక వసతులు, ట్రాఫిక్ సమస్యలు, కాలువలు, రోడ్లు, పార్కింగ్, భద్రత వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్నారు. బహుళ అంతస్తు భవనాలు, వాణిజ్య కేంద్రీకరణతో పెరిగిన ట్రాఫిక్ సమస్యలు, కాలువల విస్తరణ లేకపోవడం, నీటి సరఫరా లోపాలు వంటి సమస్యలపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అసంతృప్తిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తుండగా, బి ఆర్ ఎస్ తమ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసి కేడర్ ఉత్సాహాన్ని పెంచే ప్రయత్నంలో ఉంది. బి జె పి మాత్రం నగర అభివృద్ధి, కేంద్ర ప్రణాళికల సమన్వయంతో "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తే హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా మారుతుంది" అని ప్రజల్లో నినదిస్తోంది.

ఈ నియోజకవర్గంలో సుమారు 2.15 లక్షల వోటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 49%, పురుషులు 51%. మైనారిటీ వోటర్లు దాదాపు 25% వరకు ఉండగా, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు ప్రధాన వోటు బలం. గత ఎన్నికల్లో వోటింగ్ శాతం కేవలం 47% మాత్రమే ఉండటం గమనార్హం. ఈసారి అధిక వోటింగ్ జరిగితే కాంగ్రెస్‌కి, తక్కువ వోటింగ్ జరిగితే బి ఆర్ ఎస్ కు ప్రయోజనం కలుగుతుందనే విశ్లేషణ ఉంది. బి జె పి మాత్రం యువత, వ్యాపార వర్గం, ఉన్నత విద్యావంతుల వోటర్లలో తన వోటు శాతం పెంచుకోవాలని ప్రయత్నిస్తోంది.

ప్రస్తుతం రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, మూడు పార్టీల మధ్య సమాన స్థాయి పోటీ ఉన్నప్పటికీ రాష్ట్ర అధికారంలో ఉన్న కారణంగా కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి ఆకర్షణ, ప్రభుత్వ యంత్రాంగ మద్దతు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పబ్లిక్ సెంటిమెంట్ ఈ అంశాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. బి ఆర్ ఎస్ పట్ల స్థానిక స్థాయిలో గోపీనాథ్ కుటుంబానికి ఉన్న సానుభూతి, కేడర్ నిబద్ధత సహకారం, ప్రభుత్వ వ్యతిరేక వాతావరణం అనుకూలంగా మారవచ్చు. బి జె పి మాత్రం నగరాభివృద్ధి, పారదర్శక పాలన, జాతీయ నాయకత్వం వంటి అంశాలను ఎత్తి చూపి యువత వోటర్లను ఆకర్షించగలదే కాని గెలుపు మాత్రం కఠినంగా కనిపిస్తోంది.

జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక కేవలం ఒక నియోజకవర్గం ఫలితమేగాక తెలంగాణ రాజకీయ దిశను మారుస్తున్న ఒక యుద్ధ రేఖగా నిలిచింది. కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలం చేకూరుతుంది, ప్రభుత్వ ప్రజాదరణ పెరుగుతుంది. బి ఆర్ ఎస్ గెలిస్తే అది పార్టీ పునరుజ్జీవనానికి నాంది అవుతుంది, కేడర్‌కి ఉత్తేజం వస్తుంది. బి జె పి గెలిస్తే నగర రాజకీయాల్లో కొత్త ధ్రువం ఏర్పడుతుంది. ఏ ఫలితమొచ్చినా ఈ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ సమీకరణాలను తప్పక మార్చబోతుంది. ప్రజల తీర్పే తుదికి రాజకీయ దిశను నిర్ణయించే శక్తి.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్టు...
9440595494


### పెద్ద పేగు క్యాన్సర్

## ప్రారంభ లక్షణాలు ఇవే!



ప్రస్తుతం పెద్ద పేగు క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరుగుతున్నాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు చాలా మంది దీని బారినపడుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది యుక్త వయసులో ఉన్న వారు కూడా పెద్ద పేగు క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు విడిచిన వారు చాలా మందే ఉన్నారు. అయితే ఇది ప్రాణంతాకంగా మారడానికి ముఖ్య కారణం, దీని లక్షణాలు బయటపడకపోవడం. అందుకే పెద్ద పేగు క్యాన్సర్ ప్రారంభ దశలో ఉన్నప్పుడే దీనిని గుర్తించాలంట. పెద్ద పేగు క్యాన్సర్‌కు కొలొరెక్టల్ క్యాన్సర్ అని కూడా అంటారు. ఇది ఎక్కువగా పెద్ద పేగు, పురీషనాళంలో అభివృద్ధి చెందే ఒకరకమైన క్యాన్సర్, ఇది ఎక్కువగా వృద్ధులలో కనిపిస్తుంది. ముఖ్యంగా 50 సంవత్సరాలు పై బడిన వారిలో ఎక్కువగా దీని ప్రభావం ఉంటుంది. కానీ ఈ మధ్య కాలంలో చాలా మంది దీని బారిపడుతున్నారు. అయితే దీనికి ముఖ్య కారణం తీసుకుంటున్న ఆహారం , జీవనశైలినే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. గతంతో పోలిస్తే ఈ మధ్య కాలంలో పెద్దపేగు క్యాన్సర్స్ విపరీతంగా పెరుగుతున్నాయంట. దాదాపు 3.2 శాతం అధికంగా కేసులు నమోదు అవుతున్నాయని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కాగా, ఇప్పుడు మనం అసలు పెద్ద పేగు క్యాన్సర్ అంటే ఏంటీ? దీని ప్రారంభ లక్షాలు ఏవో వివరంగా తెలుసుకుందాం. ఎలాంటి కారణాలు లేకుండా గనుక మీ మలంలో ఎరుపు లేదా, ముదురు రంగులో రక్తం పడితే, తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలని చెబుతున్నారు వైద్య నిపుణులు ఎందుకంటే ఇది పెద్దపేగు క్యాన్సర్ ప్రధాన లక్షణం. అలాగే మల విసర్జనలో మార్పులు. ఎక్కువ సార్లు టాయిలెట్‌కు వెళ్లాల్సిరావడం, పొత్తి కడుపులో నొప్పి ఇవన్నీ పెద్ద పేగు క్యాన్సర్ లక్షణాలేనంట. ఇవే కాకుండా కొంత మంది ఉన్నట్లుండి ఒక్కసారిగా విపరీతంగా బరువు తగ్గిపోతారు. అలాగే, మలవిసర్జన చేసినా, కడుపు ఖాళీ అయినట్లు అనిపించకపోవడం, తీవ్రంగ, అలసట, నీరసం, ఆకలి తగ్గిపోవడం, ఎంత తిన్నా బక్కగా కనిపించడం, ఇవన్నీ కూడా పెద్ద పేగు క్యాన్సర్ లక్షణాలే, అంటున్నారు ఆరోగ్య నిపుణులు.









# ఆరోగ్య సిరి ఉసిరి

### ఇలా వాడారంటే.. జుట్టు ఒత్తుగా నడుము కింద వరకు పెరగడం పక్కా..!



ఉసిరి సీజన్ వచ్చేసింది..అవును చలికాలం అంటేనే మార్కెట్ నిండా రకరకాల పండ్లు, కూరగాయలు ఎక్కువగా కనిపిస్తాయి. వాటిలో ఉసిరి కూడా పుష్కలంగా లభిస్తాయి. ఉసిరిని ఆరోగ్యసిరిగా పిలుస్తారు. ఎందుకంటే..దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ప్రయోజనాలు నిండి వున్నాయి. ముఖ్యంగా ఉసిరి చర్మం,జుట్టు సమస్యలకు తిరుగులేని రామబాణంగా పనిచేస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉసిరితో కొన్ని రెమిడీస్ పాటించటం వల్ల మీ జుట్టు ఒత్తుగా పొడుగ్గా పెరుగుతుందని చెబుతున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళితే ఉసిరికాయలో విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది , కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఉసిరికాయలోని యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా జుట్టు పెరుగుదల ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరికాయలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చుండ్రును సమర్థవంతంగా నివారించడంలో సహాయపడతాయి. ఉసిరిలో పుష్కలమైన విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. ఇది జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఉసిరికాయ జుట్టు సహజ రంగును కాపాడటానికి సహాయపడుతుంది. తెల్ల జుట్టును నివారిస్తుంది. ఉసిరికాయ స్కాల్ప్ స్థాయిని సమతుల్యం చేస్తుంది. ఆరోగ్యకరమైన స్కాల్ప్‌ను ప్రోత్సహిస్తుంది. ఉసిరిని ఎండలో ఆరబెట్టి పెట్టి మిక్సిలో వేసి పొడర్ లా చేసి కొబ్బరి నూనెలో కలపాలి.
ఈనూనెను ముఖ్యంగా జుట్టురాలుతున్న వారు, జుట్టు పల్చగా ఉన్న వారు తరచూ వాడుతూ ఉండాలి. రోజు రాత్రిపూట ఈ నూనె తలకు బాగా అప్లై చేసుకుని ఉదయం తలస్నానం చేయాలి. ఈ విధంగా క్రమం తప్పకుండా చేస్తూ ఉంటే కొద్ది రోజుల్లో మీ జుట్టు పొడవుగా, దట్టంగా పెరుగుతుంది. అదే విధంగా జుట్టు రాలిపోవడం, జుట్టు చిట్లిపోవడం వంటి సమస్యలు ఉండవు. ఉసిరిని నేరుగా తినడం వల్ల కూడా జుట్టు రాలడం సమస్యలు పూర్తిగా నయమౌతాయి. జుట్టు రాలడం, తెల్ల జుట్టు సమస్యల్ని కూడా ఉసిరిలో ఉండే గుణాలు దూరం చేస్తాయి.

## బరువు తగ్గి, చర్మం నిగనిగలాడాలంటే

కరివేపాకు జ్యూస్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడు పుతో.. కరివేపాకు జ్యూస్ తాగితే శరీ రంలో ఎన్నో మార్పులు జరుగుతాయని అంటున్నారు. 10 కరివేపాకు ఆకులను గోరు వెచ్చని నీటిలో వేసి గ్రైండ్ చేసి.. ఉదయాన్నే తాగాలి. దీని వల్ల బరువు సులభంగా తగ్గుతారు. ఈ జ్యూస్.. జుట్టు, చర్మానికి సైతం మంచిది. ఈ రసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడు తుంది. కడుపులో మలబద్దకం సమస్యను నివారిస్తుంది. కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడు పుతో కరివేపాకు జ్యూస్ తీసుకోవటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకు జ్యూస్ తీసుకోవడం వల్ల లివర్ డీటాక్స్ అవుతుంది. లివర్ సమస్యలతో బాధపడేవారికి ఇది చాలా మంచిది. రెగ్యు




లర్‌గా తీసుకుంటే లివర్ సమస్యలు రాకుండా ఉంటాయి. కరివేపా కులో ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మన బాడీలోని ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గిస్తాయి. దీని వల్ల మంట, వాపు వంటి సమస్యలు ఉండవు. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి స్థిరంగా ఉంటా యని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఐరన్ లోపాన్ని తగ్గించడంలో కరివేపాకులో క్రియాశీలకంగా పని చేస్తుం ది. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. ఐరన్ లోపం మహిళల్లో అధికం. వీరికి ఇది చాలా ఉపయోగకరం. ఖాళీ కడుపు తో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతి వంతంగా మారుతుంది. ఈ ఆకులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పోషకాలు.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచు తాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది.

### కంటి చూపు మందగించే ముందు

## కనిపించే లక్షణాలు.. నిర్లక్ష్యం చేశారంటే

మన శరీరంలో అత్యంత విలువైన భాగాలలో కళ్లు ఒకటి. అవి లేకుండా మనం ఈ అందమైన ప్రపంచాన్ని చూడలేం. కానీ, నేడు ప్రతిరోజూ చాలా సమయం మొబైల్ స్క్రీన్ చూస్తూ గడుపుతున్నాం, కాబట్టి కళ్ళపై ఒత్తిడి పెరుగు తోంది. అలాంటప్పుడు కళ్లు కొంతకాలానికి బలహీనంగా మారుతున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, మీ కళ్లు బలహీనంగా మారాయని, కంటి చూపు తగ్గుతుందని ముందుగానే కొన్ని లక్షణాలు మిమ్మల్ని హెచ్చరిస్తాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అప్పుడప్పుడు అస్పష్టంగా కనిపించడం, దగ్గర



లేదా దూరంగా ఉన్న వస్తువులు చూస్తే ఒక్కసారిగా ఇబ్బందిగా అనిపిస్తుంది. నిరంతరం చదవడం లేదా ల్యాప్ టాప్, పీసీలు, స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ చూడటం వల్ల తలనొప్పి వస్తుంది. అంతేకాకుండా కళ్ళలో అలసటతో దురద అనిపిస్తుంది. లేదా కళ్లల్లో మంట, నొప్పి అనిపించడం కూడా కంటి చూపు మందగిస్తుందని చెప్పేందుకు సంకేతాలు. తక్కువ వెలుగులో చూడటం మీకు మరీ కష్టమవుతుంది. అలాగే కళ్లలో నిరంతరం మంటగా ఉంటుంది. అంతేకాకుండా కళ్ళలో తేమ తగ్గడంతో దురదగా ఉంటుంది. కళ్లు మూసి ఉంచాలనిపిస్తుంది. డబుల్ ఇమేజ్ కనిపిస్తుంది. ఒక వస్తువు అకస్మాత్తుగా రెండుగా కనిపించడం, వస్తువు, ఫొటోగానీ అస్పష్టంగా కనిపించటం కూడా కంటి చూపు మందగిస్తుందనే చెప్పే సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం తీవ్రంగా మారే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు చెబుతు న్నారు.




### 10 నెలల్లో ఈపీఎఫ్‌వో చేసిన

## కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?



మీరు ఉద్యోగం చేస్తూ మీ జీతం ప్రతి నెలా పీఎఫ్ కోసం తీసివేస్తుంటే మీరు తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. గత 10 నెలల్లో, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అనేక ప్రధాన నియమ మార్పులను చేసింది. ఈ మార్పులు మీ పదవీ విరమణ నిధి, పెన్షన్, ప్రయోజనాలను నేరుగా ప్రభావితం చేస్తాయి. అందుకే మీరు ఈ కొత్త నియ మాలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో మీరు లక్షల విలువైన నష్టాలను ఎదు ర్కోవలసి రావచ్చు లేదా అవసరమైన సేవ లను కోల్పోవచ్చు. అందుకే మరింత ఆల స్యం చేయకుండా గత 10 నెలల్లో ఈపీ ఎఫ్‌వో చేసిన ప్రధాన మార్పుల గురించి తెలుసుకుందాం.

**1. అధిక పెన్షన్ ఎంపిక:**
కొత్త ఈపీఎఫ్‌వో?నిబంధనల ప్రకారం, పెన్షన్ గణన పద్ధతి పూర్తిగా మారిపోయింది. గతంలో మీ చివరి జీతం ఆధారంగా పెన్షన్ నిర్ణయించేది. కానీ ఇప్పుడు అది గత 60 నెలల సగటు జీతం ఆధారంగా ఉంటుంది. దీని అర్థం మీ మొత్తం కెరీర్ ఆదాయం సగటు ఆధారంగా మీ పెన్షన్ ఇప్పుడు నిర్ణయించబడుతుంది. ఇది మీకు మరింత స్థిరమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. ఉదాహరణకు, ఒక ఉద్యోగి చివరి జీతం రూ.50,000 అయితే, వారి పెన్షన్ ఇప్పుడు ఆ సగటు ఆధారంగా నిర్ణయించబడుతుంది. సెప్టెంబర్ 1, 2014 నుండి అమలులోకి వచ్చే ఈ కొత్త నియమం, ఉద్యోగులు వారి సహకారాల ఆధారంగా న్యాయమైన పెన్షన్ పొందేలా ఇటీవల మరింత పారదర్శకంగా చేయబడింది.

**2. నిమిషాల్లో పీఎఫ్ డబ్బులు:**
లక్షలాది మంది సభ్యులకు ఉపశమనం కలిగించడానికి ఒక పెద్ద అడుగు వేసింది. ఇప్పుడు మీకు మీ ప్రావిడెంట్ ఫండ్ నుండి ముందస్తు చెల్లింపు అవసరమైతే ఇల్లు కట్టడం, మీ పిల్లల వివాహం, విద్య లేదా అత్యవసర వైద్య సేవల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. కొత్త నిబంధనల ప్రకారం, ఈపీఎఫ్‌వోఆటో–క్లెయిమ్ సెటిల్మెంట్ సిస్టమ్"ను ప్రవేశపెట్టింది. అంటే డబ్బు మీ బ్యాంకు ఖాతాకు వెంటనే నేరుగా బదిలీ చేయబడుతుంది. ఈ సౌకర్యం పూర్తిగా డిజిటల్, ఉద్యోగులకు నిధులు అవసరమైన ప్పుడు తక్షణ సహాయం అందేలా పారదర్శకతతో రూపొందించారు.

**3. మీరు మొత్తం మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు:**
ఈపీఎఫ్ ఉపసంహరణలకు సంబంధించిన నియమాలను సరళీకృతం చేసింది. సభ్యులు ఇప్పుడు వారి ఖాతాలోని "అర్హత కలిగిన బ్యాలెన్స్"లో 100% వరకు ఉపసంహరించుకోవచ్చు. ఇందులో ఉద్యోగి, యజమాని ఇద్దరూ చేసే విరాళాలు కూడా ఉంటాయి. అయితే వడ్డీని కొనసాగించడానికి పదవీ విరమణ కోసం కనీసం 25% బ్యాలెన్స్ ఖాతాలో ఉండాలి.

**4. పెన్షన్ బహుమతి:**
ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు గరిష్ట పెన్షన్ పరిమితిని నెలకు రూ.7,500 నుండి రూ.15,000 కు పెంచడం ద్వారా ఒక పెద్ద ఉపశమనాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయం అమలు చేస్తే దీని కంటే ఎక్కువ సంపాదించే ఉద్యోగులు పదవీ విరమణ సమయంలో వారి పెన్షన్‌ను రెట్టింపు పొందుతారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న సమయంలో ఈ దశ ఉద్యోగుల ఆర్థిక భద్రతకు కీలకం కావచ్చు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం లభిస్తుందని నిర్ధారించడం లక్ష్యం.


**5. ATMT+PFఉపసంహరణ:**
మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే మీ ఈపీఎఫ్ ఖాతా నుండి నిధులను ఉపసంహరించుకోవడం ఇప్పుడు గతంలో కంటే సులభం అవుతుంది. ఆన్‌లైన్ క్లెయిమ్ ప్రక్రియను చాలా సరళీకృతం చేసింది. మీరు మీ పీఎఫ్ ఖాతా నుండి నిమిషాల్లో అడ్వాన్స్‌ను ఉపసంహరించుకోవచ్చు. మీరు చేయాల్సిం దల్లా మీ యాక్టివ్‌గా ఉండటం, కేవైసీని పూర్తి చేయడం, లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాను కలిగి ఉండటం. జనవరి నుండి మీ పీఎఫ్ ఖాతా నుండి ఉపసంహరణలు సాధ్యమవు తాయి.

**6. డబ్బు స్వయంచాలకంగా బదిలీ:**
సాధారణంగా ఉద్యోగాలు మారినప్పుడు ప్రజలు ఎదుర్కొనే అతిపెద్ద తలనొప్పి వారి పాత పీఎఫ్ ఖాతాను కొత్తదానికి బదిలీ చేయడం.

### వామ్మో.. AIతో ఇన్ని రకాల

## మోసాలు జరుగుతున్నాయా?

గూగుల్ సైతం హెచ్చరిస్తోంది!
ఆధారిత స్కామ్‌లు పెరుగుతున్నాయని, వీటిని గుర్తించడం మరింత క్లిష్టంగా మారుతున్నాయని గూగుల్ హెచ్చరించింది. సైబర్ నేరస్థులు నకిలీ ఉద్యోగ జాబితాలను సృష్టించడానికి, కార్పొరేట్ వెబ్‌సైట్‌లను అనుకరించడానికి, ప్రామాణికమైన వాటితో సమానంగా కనిపించే తప్పుదారి పట్టించే యాప్‌లను సృష్టించడానికి ఇప్పుడు జనరేటివ్ AIని ఉపయోగిస్తున్నారని కంపెనీ హెచ్చరిం చింది. సెలవుల షాపింగ్ సీజన్, సంవత్సరాం తపు ఉద్యోగ శోధనలు సమీపిస్తున్న కొద్దీ ప్రజలు, చిన్న వ్యాపారాలు ఈ అధునాతన డిజిటల్ స్కామ్‌లకు ఎక్కువగా గురవుతాయని గూగుల్ ట్రస్ట్ అండ్ సేఫ్టీ బృందం హెచ్చరించింది. గూగుల్ ప్రకారం.. మోస పూరిత వ్యక్తులను మోసగించడానికి స్కామర్లు వెబ్‌సైట్ డిజైన్‌లు, కార్పొరేట్ బ్రాండింగ్, వాస్తవిక రిక్రూటర్ ప్రొఫైల్‌లను అనుకరించ డానికి AIని ఉపయోగిస్తున్నారు.
ఏ రకమైన మోసాలు పెరుగుతున్నాయి?
అత్యంత ప్రజాదరణ పొందిన వ్యూ హాలలో నకిలీ ఉద్యోగ జాబితాలు బాగా ప్రా చుర్యం పొందాయి. ఈ స్కామ్‌లో స్కామర్లు ప్రసిద్ధ కంపెనీలు లేదా ప్రభుత్వ సంస్థల ప్రతినిధులుగా నటించి, దరఖాస్తుదారుల నుండి వ్యక్తిగత సమాచారం లేదా ప్రాసెసింగ్ రుసుములను అభ్యర్థిస్తారు. కొన్నిసార్లు బాధితు లు సమాచారాన్ని



దొంగిలించడానికి ఉద్దేశిం చిన నకిలీ ఇంటర్వ్యూలను డౌన్‌లోడ్ చేసుకునేలా మోసపోతారు. "రివ్యూ ఎక్స్‌టా ర్షన్" అనేది వ్యాపారాలను లక్ష్యంగా చేసుకోవ డానికి ఒక పద్ధతి, దీనిలో దాడి చేసేవారు నకిలీ వన్–స్టార్ సమీక్షలతో వ్యాపార జాబితాలను పేల్చివేసి, ఆపై వాటిని తొలగించడానికి డబ్బు డిమాండ్ చేస్తారు. గూగుల్ దీనికి ప్రతిస్పందిస్తూ రిటైలర్లు సత్వర చర్య తీసుకోవడానికి వారి వ్యాపార ప్రొఫైల్‌ల ద్వారా నేరుగా దోపిడీ ప్రయత్నాలను నివేదిం చడానికి వీలు కల్పించే లక్షణాన్ని ప్రవేశపెట్టింది. AI అనుకరణతో కూడిన స్కామ్‌ల పెరుగుదలను కూడా సలహాలో ప్రస్తావించారు. మోసగాళ్ళు ప్రసిద్ధ AIసాధనాల నకిలీ వెర్షన్‌లను ప్రారంభిస్తున్నారు, వీటిని తరచుగా ప్రత్యేకమైన లేదా ఉచిత యాక్సెస్‌గా మార్కెట్ చేస్తారు, ఇవి రహస్యంగా మాల్వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి లేదా వినియోగదారు ఆధారాలను దొంగిలిస్తాయి. గోప్యతా పరిష్కారాలను అందిస్తున్నట్లు చెప్పుకునే కొన్ని AI యాప్‌లలో దాచిన మాల్వేర్ కూడా ఉన్నట్లు కనుగొనబడిందని గూగుల్ హెచ్చరించింది.

## హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు భారీ గుడ్‌న్యూస్

ఏంటో తెలిస్తే ఎగిరిగంతులేస్తారు!
మీరు HDFC బ్యాంక్ నుండి గృహ రుణం తీసుకుంటే మీకో గుడ్‌న్యూస్. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకులలో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన MCLR (మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేట్)ను తగ్గించింది. ఈ బెంచ్‌మార్క్‌తో అనుసంధానిం చిన రుణాలు ఉన్న కస్టమర్లపై ఇది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. కొత్త రేట్లు నవంబర్ 7, 2025 నుండి అమలులోకి వస్తాయి. అలాగే బ్యాంక్ కొన్ని కాలపరిమితులకు రేటును 10 బేసిస్ పాయింట్లు వరకు తగ్గించింది.

**ఏ రుణ కాలపరిమితిపై వడ్డీ తగ్గుతుంది?**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వివిధ కాలపరిమితి గల రుణాలకు రేట్లను స్వల్పంగా తగ్గించింది. బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఇప్పుడు 8.35% నుండి 8.60% వరకు ఉన్నాయి. గతంలో ఈ రేట్లు 8.45%, 8.65% మధ్య ఉండేవి.
కొత్త వడ్డీ రేట్లు:
ఓవర్‌నైట్ MCLR: 8.45% నుండి 8.35కి తగ్గింది
1–నెల MCLR: 8.40% నుండి 8.35%కి తగ్గింది
3–నెల MCL: 8.45% నుండి 8.40%కి తగ్గింది



6–నెల MCLR: 8.55% నుండి 8.45%కి తగ్గింది
1–సంవత్సరం MCLR: 8.55% నుండి 8.50%కి తగ్గింది
2–సంవత్సరాల MCLR: 8.60% నుండి 8.55%కి తగ్గింది
3–సంవత్సరాల MCLR: 8.65% నుండి 8.60%కి తగ్గింది

**MCLRఅంటే ఏమిటి?**
MCLR (మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేట్). ఒక బ్యాంక్ కస్టమర్‌కు రుణం ఇవ్వగల కనీస వడ్డీ రేటు. సరళంగా చెప్పాలంటే రుణంపై వసూలు చేసే వడ్డీ రేటును నిర్ణయించేది బ్యాంక్ 'బేస్ రేటు'. మరింత పారదర్శకంగా, మార్కెట్–లింక్డ్ లోన్ వడ్డీ రేట్లను నిర్ధారించడానికి ఆర్బీఐ 2016లో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఆర్బీఐ రెపో రేటు పెరిగినా లేదా తగ్గినా, ఎంసీఎల్ఆర్ కూడా మారుస్తుంది. ఇది మీ MCLR ని నేరుగా ప్రభావితం చేస్తుంది.

**గృహ రుణం తీసుకున్న వారికి ఎలాంటి ప్రయోజనం ఉంటుంది?**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గృహ రుణ రేట్లు ప్రస్తుతం రెపో రేటుకు అనుసంధానించబడి ఉన్నాయి. కానీ చాలా పాత రుణాలు ఇప్పటికీ ఎంసీఎల్ఆర్‌కి అనుసంధానించి ఉన్నాయి. ఈ తగ్గింపు వల్ల ఈ కస్టమర్లు వెంటనే ప్రయోజనం పొందుతారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, గృహ రుణ వడ్డీ రేట్లు ప్రస్తుతం 7.90% నుండి 13.20% వరకు ఉంటాయి. ఇది కస్టమర్ క్రెడిట్ ప్రొఫైల్, రుణ రకాన్ని బట్టి ఉంటుంది. దీని అర్థం మీరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుండి గృహ రుణం కలిగి ఉంటే కొత్త రేట్ల ఆధారంగా మీ EMIని కొన్ని వందల నుండి కొన్ని వేల రూపాయల వరకు తగ్గించవచ్చు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఈ చర్యకు స్థిరమైన రెపో రేట్లు,పెరిగిన లిక్విడిటీ కారణమని బ్యాంకింగ్ నిపుణులు భావిస్తున్నారు.

### కార్డు, పిన్ నంబర్ లేకుండా ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా

## స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు..!



ఇప్పుడు మీకు ఎటీఎంల నుండి నగదు తీసుకోవడానికి కార్డు అవసరం లేదు. మీరు మీ స్మార్ట్‌ఫోన్, యూపీఐ యాప్‌నీ ఉపయోగించి సులభంగా నగదు తీసుకోవచ్చు. ఈ 'ఇంటర్ ఆపరబుల్ కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రావల్' టెక్నాలజీ ద్వారా ఈ నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇది అన్ని వర్గాల ప్రజలకు సురక్షితమైనది. అలాగే అనుకూలమైనది. గతంలో ప్రజలు ఏటీఎంలకు డెబిట్ కార్డులను తీసుకెళ్లేవారు. PIN లేదా కార్డ్ స్కిమ్మింగ్ మర్చిపోతారనే భయం ఉండేది. అయితే ఇప్పుడు ICCW టెక్నాలజీతో Google Pay, PhonePe, Paytm, BHIM UPIయాప్‌లను ఉపయోగించి ప్రజలు నగదును ఉపసంహరించుకోవచ్చు. ఈ ప్రక్రియలో మీరు 'ATM QR కోడ్‌ను స్కాన్ చేయండి' అలాగే UPI PINతో ధృవీకరించాలి. ఇందులో ఎటువంటి కార్డు అవసరం లేదు. ఈ కొత్త వ్యవస్థలోని ప్రక్రియ చాలా సులభం. ముందుగా ఏదైనా ICCW మద్దతు ఉన్న' ఎటీఎంని సందర్శించండి. తర్వాత నగదు ఉపసంహరణ' ఎంచుకుని, మీకు కావలసిన మొత్తాన్ని (రూ.100 నుండి రూ.10,000 వరకు) నమోదు చేయండి. ఇప్పుడు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పిన్‌తో నిర్ధారించండి. ఇలా చేసిన తర్వాత మీకు కొన్ని నిమిషాల్లోనే నగదు అందుతుంది. క్యూఆర్ కోడ్ 30 సెకన్లు మాత్రమే చెల్లుబాటు అవుతుందని గుర్తించుకోండి. అంటే మోసం జరిగే ప్రమాదం తగ్గుతుంది. మీరు బ్యాంకు రోజువారీ పరిమితి కంటే ఎక్కువ విత్‌డ్రా చేయడానికి ప్రయత్నిస్తే యాప్ మీకు వెంటనే తెలియజేస్తుంది. ఈ సౌకర్యం వృద్ధులకు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు బ్యాంకింగ్‌ను సులభతరం చేసింది. ఇది కార్డులు పోగొట్టుకోవడం, పిన్‌లు మర్చిపోవడం లేదా పొడవైన క్యూలలో నిలబడటం వంటి ఇబ్బందుల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. ఈ సౌకర్యం యువతకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. చాలా బ్యాంకులు భవిష్యత్తులో ఏటీఎంలు, యాప్‌లను ICCWలో అనుసంధానించాలని యోచిస్తున్నాయి.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**అల్వాల్, నవంబర్8 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ గ్యారెంటీలు అమలు చేస్తున్న ధీరుడు అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషిచేసిన నాయకులని తెలంగాణ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. జడ్పీటీసీ నుండి ఎంపీ ఎమ్మెల్యే నుండి ముఖ్య మంత్రి స్థాయికి ఎదిగిన గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, తోట లక్ష్మీ కాంత్ రెడ్డి, నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సుదేందర్ రెడ్డి, కృష్ణా గౌడ్, టీవీ భాస్కర్, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, రాజసింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సూర్య కిరణ్ , దేవేందర్ ,శ్రీశైలం యాదవ్, శేఖర్ ,ప్రవీణ్ ,సాయిరాంగౌడ్, వివి రావు, వీనస్ మేరీ, లక్ష్మి, జ్యోతి, మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**అల్వాల్, నవంబర్ 8 (నినాదం):** మల్కాజ్గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, చంద్రశేఖర్,ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి,వినోద్ యాదవ్ సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, పిట్టల నాగరాజు, సయ్యద్ మబ్బు,ఫరూక్, ఫరీద్, ఇందిరా ప్రియదర్శిని, ఆశ,ప్రభా,కుట్టి శ్రీనివాస్, ఆగమయ్య, కొండగౌడ్, బ్రహ్మయ్య, సిరి గిరి రాజు,కన్నెమల నాగరాజు,సురేష్ సింగ్,పంజా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## జవహర్‌నగర్‌లో సీఎం జన్మదిన వేడుకలు



**జవహర్‌నగర్, నవంబర్ 8 (నినాదం):** పేదల పాలిటి పెన్నిధి, అపర చాణిక్యుడు, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న అపర దురందరుడు మన ఎనుముల రేవంత్ రెడ్డే నని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ కార్పొరేషన్లు సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ కు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి అభివృద్ధి లో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయికుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి, దళిత కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గండి సునీత, సేవాదళ్ నాయకురాలు విజయరాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, అధ్యక్షులు సాయికృష్ణ, సీనియర్ నాయకులు కన్నయ్య రాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రాజు యాదవ్, నాయకులు నర్సింగరావు, బూడిద వెంకటేష్, సత్యనారాయణ , వీర్ల బుజ్జి, అజయ్ కుమార్, నా యొక్క భాస్కర్ పటేల్, మిట్టు, గార ఉపేందర్, నర్సింగ్ రావు, మహిళా కాంగ్రెస్ నాయకులు లతా, సరిత, జోగి సునీత ,నాయకులు సుబ్బారావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన 11జోనల్ స్పోర్ట్స్ మీట్

### బహుమతులు అందుకున్న విజేతలు





**వికారాబాద్, నవంబర్ 8(నినాదం):** గత మూడు రోజులుగా వికారాబాద్ జిల్లా కేంద్రం అంతగిరిపల్లిలో నిర్వహించిన 11జోనల్ స్పోర్ట్స్ మీట్ శనివారంతో ముగిసింది. విజేతలకు అధికారులు బహుమతులు అందజేశారు. అండర్ 14 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెం లో ప్రథమ బహుమతి పెద్దేముల్ పాఠశాల కు చెందిన ఎం విజయ్, ద్వితీయ బహుమతి సి హెచ్ ఉదయ్ శంషాబాద్, తృతీయ బహుమతి జి. ప్రవీణ్ ఇబ్రహీంపట్నం, హై జంప్ లో ప్రథమ బహుమతి ఎం విశాల్, పెద్దేముల్, ద్వితీయ బహుమతి సుశాంత్ శంషాబాద్, తృతీయ బహుమతి కె ఉమేష్, కొందుర్గ్, అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి బి మహేందర్ శివారెడ్డిపేట, ద్వితీయ బహుమతి కె ప్రకాష్ పెద్దేముల్, తృతీయ బహుమతి కె. మధు ఇబ్రహీంపట్నం, అండర్ 18 విభాగం లో ప్రథమ బహుమతి రోహిత్ పరిగి, ద్వితీయ బహుమతి టి చందు పెద్దేముల్, తృతీయ బహుమతి పి ప్రశాంత్ శంషాబాద్, బహుమతి బహుమతి పరిగి, ద్వితీయ బాహుమతి గౌలిదొడ్డి, తృతీయ బహుమతి పెద్దేముల్ పాఠశాలలు అందుకున్నాయి. అండర్ 19 విభాగంలో 200 మీటర్స్ లో ప్రథమ బహుమతి వి బన్ని, ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి జె చంద్రశేఖర్ శంషాబాద్, హై జంప్ లో ప్రథమ బహుమతి ఎ సత్యనారాయణ శివరెడ్డి పేట, ద్వితీయ బహుమతి జి శివ ప్రసాద్ పెద్దేముల్, తృతీయ బహుమతి కె భీంరావ్ చిలుకూరు, 400 రిలే అండర్ 19 విభాగంలో ప్రథమ బహుమతి ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి పెద్దేముల్, తృతీయ బహుమతి చిలుకూరు పాఠశాలలు కైవసం చేసుకున్నాయి. ఛాంపియన్ షిప్ సాధించిన పాఠశాలలు అండర్ 14 విభాగంలో చిలుకూరు, అండర్ 17విభాగంలో ఇబ్రహీంపట్నం, అండర్ 19 విభాగంలో పరిగి నిలిచాయి. ఈ సందర్భంగా విజేతలకు డి సి వో సాయిలత బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రగతి నివేదికను ప్రిన్స్ పాల్ రామాదేవి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలపీ డి లు,పీ ఈ టి లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని ఉన్నతంగా రాణించాలి

### క్రీడలతో సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది
### సిఆర్‌పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపల్ డి.అపర్ణ



**జవహర్‌నగర్, నవంబర్ 8 (నినాదం):** జాతీయస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణిస్తే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని సిఆర్ పిఎఫ్ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాతినిధ్యం లభిస్తుందని సిఆర్పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపల్ డి. అపర్ణ అన్నారు. సరూర్నగర్ అథ్లెటిక్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి డిస్కస్ త్రో, జావలిన్ పోటీల్లో సిఆర్పిఎఫ్ విద్యార్థి కూర పాటి వసంత్ కుమార్ పాల్గొని రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లోని సిఆర్పిఎఫ్ పాఠశాలలో ప్రిన్సిపల్ డి. అపర్ణ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వసంత్ కుమార్ కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎన్నుకొని మక్కువ పెంచుకోవాలన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో గెలుపొంది విద్యార్థులు దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరము రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థి వసంత్ కుమార్ ను అభినందించారు. ఈనెల 15 ,16వ తేదీన హైదరాబాదులో జరిగే పోటీల్లో వసంత్ కుమార్ పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్, ఆశాజికుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## కొడంగల్ అభివృద్ధికి సహకరించాలి



**వికారాబాద్,నవంబర్ 8(నినాదం):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం ప్రజల తరపున ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్ వ్రాయు బహిరంగ లేఖ ఏమనగా, కొడంగల్ నియోజకవర్గం తాలుకు అంటూ మమ్మల్ని సంబోధించే విధంగా ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికై ముఖ్యమంత్రి పదవి అలంకరించిన మీరు నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాము. ఇక్కడ అభివృద్ధి కోసం చేసిన శంకుస్థాపన చేశారో అక్కడే పనులు చేపట్టాలని కోరుతున్నాము. ముఖ్యంగా పాఠశాలలు, మెడికల్ కళాశాల, వెటర్నరీ కళాశాల, ఇంటర్నేషనల్ పాఠశాల, ఫైర్ స్టేషన్, మార్కెటింగ్ యార్డు, తహసీల్దార్ కార్యాలయం, బిసీ వసతి గృహం, నేషనల్ హైవేలు, రైల్వే స్టేషన్, అభివృద్ధికి సంబంధించిన ప్రతి ఒక్కటి ఇక్కడే ఉండే విధంగా చూడాలి. ఇతర ప్రాంతాలకు తరలించి కొడంగల్ ప్రజలకు అన్యాయం చేయకూడదని మనవి చేస్తున్నాము. గతంలో ఇచ్చిన హామీలు రైల్వే ప్రాజెక్టు, సిమెంట్ ఫ్యాక్టరి, డిగ్రీ కళాశాల, మహిళ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తారని నమ్ముతున్నాము. అదేవిధంగా కొడంగల్ లో ఎల్ ఐ సి బ్రాంచ్, ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. గతంలో ఉన్న కార్యాలయాలను కొనసాగించాలి. మీరు ముఖ్యమంత్రిగా పదవిలో ఉండటం కొడంగల్ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాము. అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందని నమ్ముతున్నాము. మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేయాలని మా మనవి. అంటూ తమ నియోజకవర్గం నుండి ఎన్నికైన ముఖ్యమంత్రి కి ఈ లేఖ వ్రాస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో వివరించారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు దర్శనం

**అల్వాల్, నవంబర్ 8 (నినాదం):** ఈనెల కార్తీకం హిందువులకు ఈనెల శివుడు విష్ణువుకు లిద్దరికి పూజా కొరకు చాలా పవిత్రమైనది.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి శనివారం సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**కాప్రా, నవంబర్ 8 (నినాదం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద టి పి సి సి లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వి.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే నెం.1 ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి, నర్సింగ్ రావు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ ఉద్దిన్, సాయి బాబా, ప్రేమ్ కుమార్ గౌడ్, యాదయ్య, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రకుంట నవీన్, ప్రవీణ్, ఈసుఫ్, శాంతి గార్డెన్ నరేష్, విజయ్, ఫిరోజ్ , రేవంత్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, సద్దాం, మరియు మహిళా అధ్యక్షురాలు ఉమ, శాయిని, మమత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**వికారాబాద్, నవంబర్ 8(నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి, కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సీ ఎం ను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల్లో కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యంతో ఉండాలని, ప్రజలకు మంచి చేయాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుఖాంతమైన బాలిక మిస్సింగ్ మిస్టరీ

### సకాలంలో స్పందించిన పోలీసులు

**జవహర్‌నగర్, నవంబర్ 8 (నినాదం):** కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుకుంటున్న శృతిక అనే అమ్మాయి నిన్న సాయంత్రం తప్పిపోయిన సంఘటన స్థానికంగ సంచలనాన్ని సృష్టించింది.అమ్మాయి తల్లితండ్రులు బంధువుల ఆక్రందన ప్రజలు ప్రజాసంఘాల ఆందోళనతో నోబుల్ స్కూల్ వద్ద వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పేరెంట్స్ వద్ద నుండి పిర్యాదు తీసుకున్న జవహర్ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేసి తమదైన శైలిలో దర్యాప్తు ముమ్మరం చేశారు. సిఐ సైదయ్య ఆధ్వర్యంలో ఎస్ ఐ వేణుమాధవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసును కొన్ని గంటల్లో ఛేదించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వేణుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ కుటుంబ కలహాలు మానసిక వత్తిడితో బాలిక జనగామ దగ్గరలోని ఇటిక్యాల అనే గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లిందన్నారు. సీసీ కెమెరాలతో పాటు కాల్ డేటాను పరిశించి అమ్మాయి ఆచూకీ కనిపెట్టామని అన్నారు. ఆపై బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లితండ్రులకు క్షేమంగా అప్పజెప్పామన్నారు. బాలిక క్షేమంగా రావడం పట్ల జవహర్ నగర్ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.



## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి



**సిద్దిపేట, నినాదం:** రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్ తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేకు కోసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అత్యవసర పనులు చేపడుతున్న గొప్ప మనసున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్, గౌరబోయిన సంపత్, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, సందెబోయిన తిరుపతి, సి. హెచ్. బాలయ్య, బస్వరాజు రాములు, తుపాకుల శ్రీనివాస్, దేవులపల్లి శ్రీకాంత్, అనుముల జయపాల్ రెడ్డి, పంగ రాజ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, ముక్కెర లింగం, గౌరబోయిన రాజు, బడే సాంబయ్య, మ్యాక రజినీకాంత్, ఆదిమూలం మైసయ్య, జెల్ల పోచయ్య, ఆడెపు ఆనందం, దేవులపల్లి శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత హత్య

- అక్రమ సంబంధమే హత్యకు దారి తీసినట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడి
- పోలీస్‌స్టేషన్లో లొంగిపోయిన నిందితుడు రాజేష్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 8 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ హత్యకు గురైన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ మున్సిపాలిటీ బహుదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్‌లో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఒంటరి మహిళ స్వాతి(30) తన ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తుంది. ఈమెకు 2015 సంవత్సరంలో వివాహమైంది. గత సంవత్సరం క్రితం స్వాతి భర్త తో వివాదాల కారణంగా బహదూర్ పల్లికి వచ్చి బోయిని కిషన్ ఇంటిలో నివాసం ఉంటుంది. పెద్ద కుమారుడిని హాస్టల్లో పెట్టి చదివిస్తూ, చిన్న కుమారుడితో గ్రీన్ హిల్స్ కాలనీలో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. గతంలో భర్త గొడవ పడిన సమయంలో పంచాయితీ కోసం మధ్యవర్తిత్వం వహించిన ఇంటి యజమాని కిషన్ సైతం అక్కడికి వెళ్లి రావడం జరిగిందని, స్వాతి కిషన్ ఇంటిలో అద్దెకు నివాసం ఉండడం, ఆ పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసినట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో ఇటీవల పది రోజులుగా వీరి ఇరువురి మధ్య వివాదం కొనసాగుతునట్లు, శనివారం ఉదయం 6 గంటల సమయంలో స్వాతి చిన్న కుమారుడు పక్క గదిలో నిద్రిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి స్వాతి గొంతు కోసి హత్య చేసి వెళ్లారు. స్వాతి కుమారుడు గదిలోకి వచ్చి రక్తపు మడుగులో పడి ఉన్న తల్లిని చూసి భయంతో పరుగులు పెట్టి పక్కనున్న వారికి తెలుపడంతో చుట్టుపక్కల వారు చేరుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నేతృత్వంలో పోలీస్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, సీసీ ఫుటేజీలను సేకరిస్తున్న సమయంలో స్వాతి నివసిస్తున్న ఇంటి యజమాని అల్లుడైన అల్లుడు రాజేష్ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయినట్లు తెలిపారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉన్నట్లు దుండిగల్ సీఐ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని శవంను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సిఐ వివరించారు.

## నాగారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

**కీసర, నవంబర్ 08, (నినాదం):** మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చౌరస్తాలో ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షుడు ముప్పరామారావు పాల్గొని, ఈ సందర్భంగా వృద్ధులతో కేక్ కట్ చేయించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి, బాల్ రెడ్డి, గోవింద్ సింగ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, దిలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు



**సిద్దిపేట, (నినాదం):** అభివృద్ధి సంక్షేమం కావాలంటే మరో 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలి అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేకు కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్త నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాన్య ప్రజల కష్టసుఖాలు తెలుసు అని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అని తెలిపారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలని ఆ భగవంతుడు ప్రసాదించాలి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేవుడు ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలని అని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అప్పులు తీర్చుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి మార్క సతీష్ గౌడ్ గ్యాదారి మధు దాస అంజయ్య చాంద్ మియా గయాజుద్దీన్ వహాబ్ రషద్ హర్షద్ అజ్మత్ చెంది శ్రీనివాస్ మార్క పద్మ రేణుక పద్మా రెడ్డి కవిత సంతోషి బీజాన్ బి విజయ డానియల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట (దుబ్బాక)నినాదం:** ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్ తన జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఆశీర్వదించారు, జర్నలిస్టుగా ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి, టిపిసిపి చైర్మన్ కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, కాంగ్రెస్ మండల పార్టీ నియోజకవర్గం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**అల్వాల్, నవంబర్ 8 (నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస సందర్భంగాశనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు .తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్,భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి పునాది అంగన్వాడీ ఉద్యోగులు

## ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 8(నినాదం):** జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు చిన్నారుల భవిష్యత్తు కోసం, పేద ప్రజల ఆరోగ్యం కోసం, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. వేతనం తక్కువైనా, వాతావరణం కఠినమైనా, ఈ సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలుస్తూ, తమ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగులు కన్నీటి పర్యంతమవుతూ, రేక్కాడితేనే డొక్కాడే చిరు ఉద్యోగులమేము. ఊరే పిసుగ, జీవితాలు మాయని పిసకలపై బ్రహ్మాస్త్రాలు ప్రయోగించకూడదని కోరుతున్నాం. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడానికి మాకు అప్పగించిన ప్రతి సర్వేను క్రమశిక్షణతో పూర్తిచేస్తున్నాం. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణతో పాటు శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఎన్నికల డ్యూటీలు, బిఎల్ఓ డ్యూటీలు నిర్వహిస్తున్నాం. విష జ్వరాలు ప్రబలినప్పుడు, కరోనా వంటి భయంకర వ్యాధులు వ్యాపించినప్పుడు సొంత ఫోన్లతో, సొంత నెట్వర్క్తో ఇంటింటి సర్వేలు చేశాం. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీ సిబ్బంది కేవలం ఉద్యోగులు కాదు, సమాజ నిర్మాణానికి పునాది వేస్తున్న నిశ్శబ్ద సైనికులు. వారి బాధలు వేతన పరిమితి వరకే కాదు అది సేవకు అంకితమైన వర్గం ఎదుర్కొంటున్న వేదన. అయితే ఈ వేదనను అర్థం చేసుకోగల, హృదయాన్ని తాకే స్పందన ఇవ్వగల నేతృత్వం మన జిల్లాలో ఉంది. అదే మన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ బడుగు, బలహీన, నిరుపేద వర్గాల పట్ల ఆమె చూపుతున్న సానుభూతి, పరిపాలనా స్పందన, తల్లి మమకారం కలిగిన హృదయం ఈ వర్గాలకు బలంగా నిలుస్తోంది. అనాధ యువతికి తల్లిలా పెళ్లి చేసి, అనాధల కళ్లలో అమ్మలా కనిపించడం ఆమె మానవత్వానికి అద్దం పట్టిన ఉదాహరణ.

'ఆరోగ్య మహిళ' సదస్సుల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో చూపుతున్న శ్రద్ధ, చదువులో వెనుకబడిన పిల్లలకు స్ఫూర్తి నింపే ప్రోత్సాహం, పమేలా సత్పతి ఐఏఎస్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, మనసున్న మహారాణి, అని దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపు జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని టి ఎన్జీవోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ని మీ అధికారులందరినీ ఆహ్వానిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి అంగన్వాడీ ఉద్యోగులు ఏరువా లలితా మేరీ రెడ్డి స్వరూప భాగ్యలక్ష్మి లక్ష్మి రమణ రెడ్డి స్వరూప భాగ్యలక్ష్మి రమణ ఊర్మిళ వసంత పద్మశ్రీ దాదాపు 150 మంది అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# 100 కోట్ల భూ కబ్జాపై నిబద్ధతతో నివేదిక ఇవ్వాలి

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగారాం

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 8 నినాదం:** జగిత్యాల ప్రధాన కూడలిలో 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా పై అధికారులు నిబద్ధత నివేదిక ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ధూమాల గంగారాం అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు ఎలాంటి ప్రలోబాలకు ఒత్తిడిలాకు గురికాకుండా సమన్వయంతో పని చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కువకాలం పరిపాలించిది కాంగ్రెస్ ప్రభుత్వమే జీవన్ రెడ్డికి తెలిసి పట్టణ ప్రజలను ఎందుకు మోసం చేశారని ప్రశ్నించారు. జగిత్యాల కొత్త బస్టాండులో ప్రభుత్వానికి సంబంధించినటువంటి 100 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పెట్రోల్ బంకు మరియు పలు దుకాణ సముదాయలు ఏర్పాటు చేసినట్టు వారిపై చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కబ్జాకు గురైన భూమికి సంబంధించిన ఆధారాలను జిల్లా కలెక్టర్ కు ఇవ్వడం జరిగిందని వారిచ్చిన ఆధారాలను పరిశీలించి కలెక్టర్ ఉన్నతాధికారులు ఆర్డీవో జగిత్యాల అర్బన్ తహసీల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్ గారితో కమిటీ వేసినట్టు తెలుస్తుంది. కమిటీ ఏలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా నిబద్ధతతో ప్రజలకు సంబంధించినటువంటి ఆస్తిని కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉందని మేము గుర్తు చేస్తున్నాం. ఎవరైతే మాజీమంత్రి జీవన్ రెడ్డి అత్యధిక శాతం శాసన సభ్యులుగా మరియు మంత్రిగా ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే ఈ భూమి అక్రమణం జరిగిన విషయం అందరికి తెలిసిందే అత్యధిక శాతం మున్సిపాలిటీ పరిపాలించింది కాంగ్రెస్ పార్టీనే ఎప్పుడు కూడా భూ అక్రమణ పై మాట్లాడకుండా జగిత్యాల ప్రజలను మోసం చేసినట్టు స్పష్టంగా కనబడుతుంది. ఇప్పటికైనా మీరు ఈ యొక్క భూకబ్జా విషయాన్ని బయటకు తీసుకురావాడంతో మేము స్వాగతిస్తున్నాం. ఇట్టి విషయంలో మీరు వెనుకడుగు వేయకుండ ప్రజల ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత మీపై మీప్రభుత్వంపై ఉంది. జీవన్ రెడ్డి నిబద్ధతో నిజాయితీతో ఈ విషయంలో మీరు ముందుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన కోరుతున్నాం. ఈ విషయంలో కలెక్టర్గ నియమించిన కమిటీ ఇచ్చిన వేదిక ఆధారంగా ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు మాదిగ, ధర్మపురి మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు మాదిగ గజ్జల రాజు, మాదిగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలగందల్ ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**కరీంనగర్, నవంబర్ 8(నినాదం):** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కొత్తపెల్లి మండలం ఎలగందల్ ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి గౌడ్ కేక్ కట్ చెసి సంబరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండా మల్లేశం, దుర్గం అంజయ్య, రాజా గౌడ్, సుంకే రాజు, డావ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే మల్లేశం, ఆవరగోని శీను, ఓరుగంటి చంద్రయ్య, రుద్ర మనోహర్, బత్తిని గణేష్, బోనాల అశోక్, రంగవేణ రవీందర్, బండిపెల్లి చందు, మునగల శ్రీను, దేవయ్య, గిర్ర రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 8(నినాదం):** డాక్టర్ బి అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి సిటీ కాంగ్రెస్ కార్యాలయ ఇంచార్జ్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వాకర్స్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి పెంచాల కిషన్ రావు కాంగ్రెస్ నాయకులు మూల జైపాల్ బత్తిని చంద్రయ్య ఎం శేఖర్ కిరణ్ కుమార్, వాకర్స్ నాయకులు వేల్పుల వెంకటేష్ శిరీష్ కుమార్ చాడ శ్రీధర్ రెడ్డి రవీందర్ రెడ్డి కమలాకర్ చంద్రన్న పొన్నం రాజు గంగరాజు సిరి శంకర్ బచ్చన్ సింగ్ తోడుపునూరి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



**వేములవాడ, నవంబర్ 8(నినాదం):** నిషేధిత గుడుంబా అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం వట్టెంల గ్రామంలో ఎస్ఐ వెంకట్రాజం పోలీసులు శనివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అక్రమంగా రవాణా చేస్తున్న గుడుంబాను పట్టుకున్నారు. నమిలిగుండుపల్లికి చెందిన మల్లేశం అనే వ్యక్తి మోటార్ సైకిల్పై అనుమానాస్పదంగా వెళ్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 3 లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యమైంది. ఎస్.ఐ. వెంకట్రాజం ఆదేశాల మేరకు గుడుంబాతో పాటు నిందితుడు ఉపయోగిస్తున్న మోటార్ సైకిల్ను కూడా స్వాధీనం చేసుకుని, గుడుంబా అక్రమ రవాణాకు పాల్పడిన పల్లెపు మల్లేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.ఐ. తెలిపారు.

# రోడ్డుపై దొరికిన బంగారం

## పోలీసులకు అప్పగించిన యువకులు

### యువకులను అభినందించిన సిఐ రామకృష్ణ గౌడ్

### బంగారాన్ని బాధితురాలికి అందించిన పోలీసులు





**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో కాకతీయ డిజి స్కూల్ సమీపంలో నడిరోడ్డుపై ఒక బంగారు పుస్తెలతాడు పడి ఉండడాన్ని మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన తిరుపతి, కనవేన ప్రశాంత్ లకు దొరకగా దానిని తీసుకొని వెళ్లి జమ్మికుంట పోలీసులకు అందించారు. జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, శనివారం మాచనపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ తిరుపతి అనే యువకులు డిజి స్కూల్ మీదుగా జమ్మికుంటకు వస్తున్న సమయంలో నడిరోడ్డుపై బంగారు పుస్తెలతాడు దారం తెగి పడి ఉండడంతో దానిని చూసిన యువకులు తీసుకొని నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి మాకు అందించడం జరిగిందని తెలిపారు. లక్షల రూపాయల విలువగల బంగారం వారికి దొరికినప్పటికీ బాధ్యత గల యువకులు పోలీసులకు అప్పగించి వారి నిజాయితీని చాటుకున్నారని సిఐ తెలిపారు. అనంతరం ఆ బంగారం విచారించగా ఇల్లంతకుంట మండలం మల్లెల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి మహేష్ లకు సంబంధించిన పుస్తెలతాడు అని గుర్తించి వారికి అందించడం జరిగిందని సీఐ తెలిపారు. ఇలా నిజాయితీగా వ్యవహరించిన ప్రశాంత్ తిరుపతి లను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ మౌనిక తదితరులు ఉన్నారు.



# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**కరీంనగర్, నవంబర్ 8(నినాదం):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరుతున్నాయని అందుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు మాన్యశ్రీ రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వారి ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి జన్మదినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విధారంగంలో సంస్కరణలకు మారుపేరు అల్ఫోర్స్ అని ప్రశంసిస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయని స్తున్నదని, వివిధ రంగాలలో చాలా ప్రశంసనీయమైన అభివృద్ధి నమోదు చేస్తున్నదని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇతర రాష్ట్రాలకు దీటుగా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సామర్థ్యంలో తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో క్రీడారంగంలో పై చేయి సాధిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వివిధ విద్యా సంస్థలను ముఖ్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పడం చాలా గొప్ప విషయమని చెప్పారు, అన్ని శాఖల వారిని చక్కగా సమన్వయ పరుస్తూ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తూ సకాలంలో అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కొనియాడారు. యువతకు పెద్దపీట వేస్తూ మరియు వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మరోసారి చాలా స్ఫూర్తిదాయకమైనదని. ఈ విధంగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకెళ్తున్నానని ప్రధానంగా ప్రాథమిక అవసరాలను తీర్చిదిద్దుతూ, దీక్షశిగా నిలుస్తున్నదని చెప్పారు. వేడుకలలో భాగంగా కేక్ ను కట్ చేసి వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పలు కార్యక్రమాల గురించి సంక్షిప్తంగా తెలిపి అన్ని కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలోని చక్కగా అమలవుతున్నాయని దానికి ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్, నవంబర్ 8(నినాదం):** రాష్ట విదాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.జి.ఐ.ఆర్.డి. తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ, రాజేంద్రనగర్ లో జరిగిన రాష్టస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 9 వ తరగతి కి చెందిన యన్. ప్రమధ, యస్. సాన్విక, కె. శ్రీ వికాస్, కె. వైష్ణవి లు రాష్ట్రస్థాయి గాత్ర సంగీతం బృంద విభాగం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది, జాతీయస్థాయి కి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్. శ్రీనాథ్ చేతులమీదుగా విద్యార్థులు మెమొంటో, సర్టిఫికేట్ 5000 రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థులను సంగీత ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వియు యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, నాగరాజు, భవానీ, రాము, నిఖిత సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ లు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ శిశుమందిర్లో సిద్దిపేట జిల్లా మాసవర్గ

**హుస్నాబాద్ నవంబర్ 8 నినాదం:** హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో సిద్దిపేట్ జిల్లా స్థాయి మాసవర్గ నిర్వహించడం జరిగింది. ఈ వర్గలో సిద్దిపేట్, తడ్కపల్లి, గజ్వెల్, హుస్నాబాద్ పాఠశాలల నుండి 36 మంది ఆచార్యులు మరియు మాతాజీలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సరస్వతీ మాత పూజ తో మొదలై తరువాత ప్రార్ధన జరిగింది. ఆ తర్వాత ఉపాధ్యాయులకు సూచనలు హుస్నాబాద్ ప్రధానాచార్య సూచిస్తూ హుస్నాబాద్ సోనీ మాతాజీ డెమో క్లాసు ఇవ్వడం జరిగింది.. తదనంతరం చింతకింది శ్రీనివాస్ డిఆర్పి ప్రశ్నపత్రాల తయారీ గురించి వివరించడం జరిగింది. తడ్కపల్లి మధు కళాత్మక రంగమంచ్ కోలాటం నేర్పించడం జరిగినది. తడ్కపల్లి ప్రధానాచార్య ప్రాజెక్టు ఎలా తయారు చేయాలో వివరించారు. శారీరక్, యోగ ఆసనాలు, ఆటలు పోతుగంటి వెంకట్ రెడ్డి మధు ఆడించారు. ఈ కార్యక్రమంలో తడ్కపల్లి ప్రధానాచార్య నవీన్, సిద్దిపేట్ ప్రధానాచార్య నరేష్, హుస్నాబాద్ ప్రధానాచార్య శ్రీలత, సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, ప్రబంధకారిని అధ్యక్షులు గౌరీశెట్టి ప్రకాష్, కార్యదర్శి బబ్బుల రవీందర్, కోశాధికారి బొమ్మగాని సతీష్, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో కావ్యకు బంగారు పతకం

## జిల్లాకె గర్వకారణంగా నిలిచిన మారుతి నగర్ విద్యార్థిని

### అభినందించిన జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభు



**జమ్మికుంట, నవంబర్ 8, (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్కు చెందిన జన్ను కావ్య జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి జిల్లా కె గర్వకారణంగా నిలిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన కావ్య, ప్రస్తుతం జమ్మికుంట సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతోంది. కరస్పాండెంట్ సునీల్, తండ్రి రమేష్ ప్రోత్సాహంతో గత ఐదు సంవత్సరాలుగా హుజురాబాద్కు చెందిన గ్లోబల్ షోటోకాన్ కరాటే డు ఇండియా జిల్లా అధ్యక్షులు ఎస్.కే. జలీల్ మాస్టర్ వద్ద ప్రత్యేక శిక్షణ పొంది క్రమంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ ప్రతిభ చాటుతోంది. ఇటీవల ఖాజీపేటలోని ఏ.జి.ఆర్ గార్డెన్ లో షోటోకాన్ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో జన్ను కావ్య అత్యద్భుత ప్రతిభతో బంగారు పతకం సాధించి జమ్మికుంట ప్రాంతానికి గొప్ప పేరు తెచ్చింది. ఈ సందర్భంగా బంగారు పతక విజేత కావ్యను అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు), వంతడుపుల రఘు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# జమ్మికుంటలో ఘనంగా అద్వానీ జన్మదిన వేడుకలు


## బిజెపి అభివృద్ధికి అద్వానీ పాత్ర కీలకం.. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం):** బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని, బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. అద్వానీ భారత ప్రధానిగా హెూం శాఖ మంత్రిగా దేశానికి వివిధ సేవలందించారని ఆయన లేని లోటు పార్టీలో కనబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య, ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్, మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి ఇకలేరు

## కృష్ణమూర్తి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ జెడ్పిటిసి శ్యామ్



**జమ్మికుంట, నవంబర్ 8 (నినాదం):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మాజీ జడ్పిటిసి బిజెపి నాయకులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కృష్ణమూర్తి భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ, జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి సర్పంచ్ గా సేవలందించి కృష్ణమూర్తి నేడు గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. సర్పంచ్ గా వ్యాపారవేత్తగా అందరికీ సుపరిచితుడైన కృష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందడు ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు కృష్ణమూర్తి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా కృష్ణమూర్తి అందించిన సేవలు అభినందనీయమని ఆయన అకాల మరణం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదానందం, కుమార్, అశోక్, వెంకటేష్ ఇతర నాయకులు. పాల్గొన్నారు.

# విద్యార్థి అమరుల త్యాగం చిరస్మరణీయం

**పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం)** విద్యార్థి అమరుల త్యాగం చిరస్మరణీయమని సామాజిక మార్పులు విద్యార్థి పోరాటాలు కీలకమని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.పవన్ కుమార్ అన్నారు. నవంబర్ 5నుండి 11 వరకు జరుగుతున్న విద్యార్థి అమరవీరుల సమస్మరణ సభల సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో విద్యార్థి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పులో విద్యార్థి పోరాటాలు కీలకమని, ఉచిత, నాణ్యమైన, సమాన విద్య కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం, సమాజ మార్పు కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ అమరులైన విద్యార్థి అమరవీరుల త్యాగం చిరకాలం స్మరణీయమన్నారు. వారి పోరాటాల ఫలితంగానే నేటి విద్యా వ్యవస్థలో కొంత మార్పు చోటు చేసుకుందని, ప్రశ్నించే హక్కును విద్యార్థుల నుండి దూరం చేసే దిశగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రశ్నలు లేని విద్య కార్పొరేట్ల చేతుల్లో వ్యాపార వస్తువుగా మారిపోయిందని, కార్పొరేట్ విద్య మానవ విలువలను క్రమంగా దెబ్బతీస్తోందని, పేదలకు విద్య అందని దూరంగా ఉండటం గమనించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో బాధపడుతున్నప్పటికీ వాటిని పరిష్కరించకుండా స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్‌లను ఆపడం, కమిటీల పేరిట కాలయాపన చేయడం ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక ధోరణి అని చెప్పారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యకు మతం రంగు పులుముతూ విదేశీ కార్పొరేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలహీనపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం అత్యంత ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పిడిఎస్యు నాయకులు స్వామి, అనిల్, అవినాష్, రాఘవేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

# సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వ పుణ్యమే

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం)** రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వ పుణ్యమేనని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని ప్రచారం చేసుకోవడం విడ్డూరకరంగా ఉందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది మున్నూరు రవీందర్ చెప్పారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ బియ్యం మాత్రమే ఇస్తుందని, ఆరు కేజీలలో ఐదు కేజీలు కేంద్రం భరిస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ఆహార భద్రత పథకం కింద గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎం జీకే వై) పథకం ద్వారా దేశంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. దేశంలో కటిక దారిద్రంతో జీవిస్తున్న పేదల ఆకలి తీర్చేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కేజీ బియ్యం మాత్రమే ఇందులో తమ వాటా ఉందని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ రేషన్ షాపులలో ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టకపోవడం, ఇటీవల రేషన్ షాపుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటోలతో కూడిన క్యారీ బ్యాగులు పంపిణీ చేయడం పట్ల ఆయన విమర్శించారు. సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అనే పేరుతో ప్రభుత్వం ముద్రించిన ఈ బ్యాగుల పంపిణీపై ఆయన మండిపడ్డారు. కేంద్రం ఉచిత ఆహార భద్రత పథకం కింద ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఒక కేజీ బియ్యానికి రూ.40 చొప్పున ఖర్చు చేస్తుందని మున్నూరు రవీందర్ వివరించారు. ఈ బియ్యం పథకం కోసం మొత్తం కేంద్ర ప్రభుత్వం రూ.5,489 కోట్లు ఖర్చు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2,800 కోట్లు మాత్రమే ఉచిత సన్న బియ్యం పథకానికి ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ పథకంలో లబ్ధి చేకూరగా ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల పంపిణీతో ఆ సంఖ్య 3.10 కోట్లకు చేరిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 94 లక్షల రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వివరించారు. పేద ప్రజలతో పాటు రాష్ట్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కోసం ఈ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది కూడా కేంద్ర ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఈ పథకం 2028 వరకు కొనసాగిస్తామని ప్రధానమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందుగానే గమనించిన ప్రభుత్వం మూడు నెలలకు సరిపడ రేషన్ బియ్యం ఒకే సారి పంపిణీ చేయడం గొప్ప విశేషమని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ బియ్యం పేద ప్రజలకు పంపిణీ చేసి ఆదుకున్న సంగతి ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రతినెల రేషన్ షాపుల ద్వారా ఒక్కొక్కరికి ఆరు కేజీల సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం వాటా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ బియ్యం వాటా కోసం ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

# అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 33వ రోజు శుక్రవారం 520 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా చిలుకూరు గ్రామానికి చెందిన కే సుధీర్, శ్రావ్య దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, యరసాని మన్మధ కుమార్,ఐ, వెంకటేశ్వర్లు, గాదం శ్రీను,సంగబోయిన అంతయ్య, వట్టి పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు. .హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో మహా మండల అగ్ని గుండ పూజా కార్యక్రమం నేటి సాయంత్రం నిర్వహిస్తున్నామని దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ప్రభుత్వం గీత కార్మికులకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 08(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కేజీ కేఎస్ మరిపెడ మండలం కార్యదర్శి మొగుళ్ల యాకన్నా డిమాండ్ చేశారు. ఈరోజు రాంపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు తిరగను శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గీత కార్మికులకు మీరిచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని, చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన, ఎక్స్‌గ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేసిన కూడా ప్రభుత్వానికి సోయి కూడా లేదని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారు. ఇంటికి పెద్దదిక్కు చనిపోతే కుటుంబం ఆగమైపోతుంది. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారు. వీరికి ఇస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెడుతున్నారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవై వేలు మించ లేదని ఈ విధంగా ఇస్తే 10 ఏళ్లు గడిచినా అందరికీ అందవని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి చేసే వారందరికీ తక్షణమే సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు, మద్యం షాప్ టెండర్లలో 25 % పెంచాలని డిమాండ్ చేశారు. శీతల పానీయాలను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని అన్నారు. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ గారు చెబుతున్నారు. పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా మరియు కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని అన్నారు. ఇన్ని ఏండ్లలో కేంద్ర సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని అన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీ కి 5 ఎకరాల చొప్పున భూమి ఇచ్చి హైబ్రిడ్ తాటి ఈత వనాలు పెంచాలని అన్నారు. కేజీకేఎస్ మండల నాయకులు బోడ ్పట్ల రాజశేఖర్, రాంపురం సొసైటీ నాయకులు రాంపల్లి బుచ్చి రాములు, రాంపల్లి ఉపేందర్, హెల్ది చిన్న మల్లయ్య, ఈరగాని పిచ్చయ్య, దోమల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, నవంబర్ 8(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సీఎం కి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేకూరుస్తున్నాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలిఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, ఎస్టి సెల్ అధ్యక్షుడు భుక్య భావుసింగ్, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్, మండల వి కార్యదర్శి మామిండ్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల రవి, నాయకులు గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలతో రైతుల ఇబ్బందులు

**-పంటచేలలో మలవిసర్జనలు వ్యర్థాలు**

**-ఇబ్బందుల్లో రైతాంగం**



**మహదేవపూర్ నవంబర్ 8, (నినాదం):** ఇసుక లారీలు రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయి లారీ డ్రైవర్లు చేస్తున్న మలవిసర్జనలు, తాగినమద్యం సీసాలు, తిన్న వ్యర్థాలను పంటచేలలో వేస్తుండటంతో లక్షలాది రూపాయలు వెచ్చించి పంట సాగు చేస్తున్న రైతాంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఎల్ అండ్ టి రోడ్ పై ఇసుక క్వారీ లకు లోడింగ్ కు వస్తున్న లారీ డ్రైవర్లు మిర్చి , పత్తి, బంతి సాగు చేస్తున్న రైతుల పంట చేలల్లో మలవిసర్జనలు , తాగిన సీసాలను, తిన్న వ్యర్థాలను వేస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లోడింగ్ కోసం వస్తున్న వందలాది లారీల డ్రైవర్లు పంటచేలను నాశనం చేస్తున్నారని తాము పంట చెలకు వెళ్తే మలవిసర్జన వాసనలు, తాగిన సీసాలు గుచ్చుకొని గాయాల పాలవుతున్నామని, ఆ వాసనలకు అడవి పందులు సైతం తమ చేలపై పడి పంటలను నాశనం చేస్తున్నాయని క్వారీ యజమానులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మిర్చి సాగులో నష్టాలను అనుభవిస్తున్న తాము అప్పులు చేసి మరి సాగు చేస్తున్నామని, వర్షాలతో అసలే నష్టాల బాటలో ఉన్న తమకు లారీ డ్రైవర్లు చేస్తున్న ఆగడాలు మరింత కష్టాల బాటన నడిపిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. టిజీఎండిసి అధికారులు , వారి యజమానులు ఏ మాత్రం పట్టించుకోకుండా రైతాంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని, వీరిపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రైతాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులు అధికారులకు విన్నవించుకుంటున్నారు.

## ప్రజల మనసు గెలిచిన ప్రజా నాయకుడు రేవంత్



**నూతనకల్ నవం బర్ 8(నినాదం):** మండల పరిధిలోని లింగంపల్లి ఎక్స్ రోడ్ దగ్గర తుంగ తుర్తి మార్కెట్ కమి టీ చైర్మన్ తీగల రెడ్డి ఆధ్వర్యంలో శని వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, సాగర్,దశరథ, సుధాకర్ రెడ్డి,కిరణ్,వెంకట మల్లు,అశోక్, గంగయ్య,సైదులు, రఘు, గణేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు**

**ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు**




**వరంగల్ నవంబర్ 8 ( నినాదం న్యూస్ ) :** జర్నలిస్టు సమస్యలను ప్ర భుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు, తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు వల్లాల జగన్ డిమాండ్ చేశారు. ఇండి యన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లోని ఫెడరేషన్ కార్యా లయం లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయకుమార్, బొట్ల స్వామి దాసు ఆధ్వర్యంలో శని వారం వజ్రోత్సవ సంబరా లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపి ణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవ త్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరా టాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకు న్నారు. ముందు గా జాతీ య అధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ కె విక్రమ్ రావు కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐఎఫ్ డ బ్ల్యూజే దేశం లోనే తొలి జర్నలిస్టు యూనియన్ 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశ వ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులు గా ఉన్నారని తెలిపారు. దేశం లోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటా లు చేస్తున్నదన్నారు. జర్న లిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్ర ధాన డిమాండ్ల ను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నద న్నారు. అందులో ముఖ్యం గా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలని ,జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథ కాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టు లకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొన సాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో జర్నలిస్టు లకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుప త్రు లలో పని చేసే విధం గా చర్యలు చేపట్టా లన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడి గించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియాను ప్ర భుత్వం గుర్తించాల న్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ బి.మల్లేష్ ,నర్సిం గ్ రావు, కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షులు దుర్గారా వు, రాజేందర్, కిరణ్ కు మార్, రాంపల్లి శ్రీనివాస్, స్వామి నాథం, గాదం సురేష్ , సిహెచ్ విజేందర్ ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## మునుగోడు నియోజకవర్గంలో పత్తికి అత్యధికంగా నష్టం

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు నవంబర్ 8 (నినాదం) :** ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మునుగోడు నియోజకవర్గంలో, అత్యధికంగా పత్తి డ్యామేజ్ అయిందని పత్తి తీత దశలో ఆకార వర్షాలు కురవడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని ఈది దురదృష్టకరమన్నారు మునుగోడు ఎమ్మెల్యే, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. వర్షానికి తడవగా మిగిలిన పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా సిసిఎల్ కొనుగోలు కేంద్రాలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని ఫోన్ లో కోరారు..తేమశాతం సాకుతో సీసీఐ అధికారులు కొంత ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సిసిఐ రిజెక్ట్ చేసిన పత్తిని దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే పతిని సిసిఐకి అమ్ముతూ క్యాష్ చేసుకుంటున్నారని, రైతులు తీసుకెళ్తే కొనని పత్తిని దళారులు తీసుకెళ్తే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ విషయంలో దళారులను. నియంత్రించడంతోపాటు సీసీఐ అధికారులు నేరుగా రైతుల పత్తిని కొనుగోలు చేసుకునే విధంగా చూడాలన్నారు..మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తిని పండిస్తున్నారని ఈ అకాల వర్షాల వల్ల 50 శాతానికి పైగా పత్తి దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. వర్షాల వల్ల పత్తి పంట దిగుబడి తగ్గిందని నాకు చూపిస్తూ సీసీఐ 12 క్వింటాల్ల నుండి 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారంటూ స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.. ఈ విషయంపై కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో మాట్లాడి వీలైనంత తొందరగా సిసిఐ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. లైసెన్సు లేకుండా దళారులు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేస్తున్నారంటూ మునుగోడు మండలంలో దళారులు ఎంతమంది పత్తి కొనుగోలు చేస్తున్నారో వారి జాబితాను సిద్ధం చేయాలనీ పోలీసులను ఆదేశించారు.

## అనంతుల జంగమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, నవంబర్ 8 (నినాదం):** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల జంగమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం గొల్లపల్లి గ్రామంలో జంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**కోదాడ (నినాదం):** ఈ నెల 16 ఆదివారం కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలను నిర్వహిస్తున్నామని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆది వారం కోదాడ పట్టణంలోని వారి నివాస ఆవరణలో వనభోజ నాలకు సంబంధించి కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకట రత్నం బాబు, నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు,ఎస్ హనుమంత రావు, కర్రీ సుబ్బారావు, మందలపు శేషు, ఉప్పగళ్ల శ్రీను, భాగం కోటయ్య, ముత్తవరపు రామారావు, వేమూరీ విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, వేమూరి విద్యాసాగర్, చిట్టిబాబు, పాల్గొన్నారు.


## బాల్య వివాహాలు బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

**ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్య భారతి**




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) :** బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై ప్రతి ఒక్కరు ప్రజలకు అవగాహన కల్పించాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ కే.దివ్య భారతి కోరారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట ఎస్డీఎం లా కళాశాలలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు గాని పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఎక్కువగా బాల్యవివాహాలను ప్రోత్సహిస్తారని, అటువంటి వారికి బాల్యవివాహాలు చేస్తే జరిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. శాశ్వతంగా బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలనపై అందరం కలిసి పని చేస్తే శాశ్వతంగా నిర్మూలించవచ్చని అన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే జీవితంలో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని, దీంతోపాటు వారు అనారోగ్యం పాలవుతారని చెప్పారు. బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా బాలలను పనిలో పెట్టుకుంటే యజమానులపై తీసుకునే చర్యలు, కేసుల గురించి వివరించాలన్నారు. కుటుంబాల్లో తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పిల్లలను చదువు మాన్పించి పనుల్లో పెడతారని, అటువంటి వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ విజయకుమార్, భాస్కర్, స్వర్గ స్వామి, కరుణాకర్, సతీష్, నర్మదా, శక్తి ప్రసాద్, నిఖిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖానాపురం నవంబర్ 8 ( నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల కమిటి అద్వర్యంలో ఖానాపురం మండల కేంద్రంలో హనుమాన్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ , కాంగ్రెస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్లజగన్ రెడ్డి, నాయకులు వెంకట ప్రసాద్ ,వల్లె శ్రీను ,ఎడ్ల భిక్షంరెడ్డి , అబ్బులు , సాగర్ రావు, ముస్తాఫ ,లాల్ సాబ్ ,లింగిడి వెంకటేశ్వర్లు ,బొమ్మగాని నవీన్ , శివరాత్రి వెంకన్న, శివరాత్రి యాకయ్య ,గొవిందు కుమార్ ,పిండికుమార్ , తదితరులు పాల్గోన్నారు.

# పార్కుల అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు..?

**-బీఆర్ఎస్ నాయకుడు షేక్ జహంగీర్ మండిపాటు**




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రం రోజు రోజుకు విస్తరిస్తుంటే మున్సిపాలిటీ మాత్రం అభివృద్ధిలో వెనుకబడి పోతుందని 31వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ అన్నారు. పట్టణంలోని కేడిఆర్ నగర్ 31వ వార్డులో సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ముందు ఉన్న పార్కు అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా తయారవుతుందని అన్నారు. గతంలో పార్కుల అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రస్తుత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి హయాంలో పార్కులను ఎంతో అభివృద్ధి చేశారని, ఆ తర్వాత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధితోపాటు పట్టణ మున్సిపాలిటీని సుందరీ కరణ చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలం గడిచినా కూడా 31వ వార్డులో గల పార్కులను గాలికి వదిలిపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా 31 వ వార్డులో గత 15 సంవత్సరాల్లో మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, కానీ పార్కుల అభివృద్ధితో పాటు 31వ వార్డులోని అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. 31వ వార్డులో గల పార్కులను అభివృద్ధి చేయకపోవడం పట్ల కాలనీవాసులు, విద్యార్థులు, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం చేయడానికి దూరం వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఎంతోమంది ఈ కాలనీలో ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొంది ఉన్నారని, వ్యాయామం చేయడానికి, వాకింగ్ చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతేకాక కాలనీలోని విద్యార్థులు, చిన్న పిల్లలు పార్కులో ఆటలు ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా పోయిందన్నారు. చిన్న పిల్లలకు సంబంధించిన క్రీడా సామాగ్రి పార్కులో కనిపించడం లేదని అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సాయంత్రం వేళల్లో సేద తీర్చుకోవడానికి పార్కులోని వస్తే ఎక్కడ చూసినా అపరిశుభ్రత, చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ పార్కుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపడం లేదని, దీంతో వనపర్తి మున్సిపాలిటీలోని అనేక పార్కులు నిరుపయోగంగా, అస్తవ్యస్తంగా పట్టణ ప్రజలకు, కాలనీవాసులకు దూరంగా ఉన్నాయని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ పార్కు అభివృద్ధి కోసం వార్డు ప్రజలు ఎదురు చూస్తున్నా ఆ వార్డు కౌన్సిలర్ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మిగతా వార్డుల్లో పార్కులు కొంత మేర అభివృద్ధి చేశారని, 31వ వార్డు పార్కును ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

## జంగమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, నవంబర్ 8 (నినాదం) :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల జంగ మ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం గొల్లపల్లి గ్రామంలో జంగమ్మ మృతదే హానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** బాధిత కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ తొర్రి కొండ ప్రభాకర్ బియ్యాన్ని అందజేశాడు. శనివారం సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో గల పెద్ద పల్లి రాములు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తొర్రికొండ ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులు పెద్దపల్లి శేఖ ర్, హేమంతులను పరామర్శించి మనోధైర్యం క ల్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహా యంగా బియ్యాన్ని అందజేసి మనసున్న మహారాజుగా నిలిచారు.

## బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన



**గోదావరిఖని నవంబర్ 8 (నినాదం):** అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో భూలక్ష్మి-మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. తల్లిదండ్రులు గాదె గౌరమ్మ, కీ/శే. మల్లయ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే శ్రీ లిమక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రియ శిష్యులు, కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ గాదె స్రవంతిసుధాకర్ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం వేదపండితుల సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కొనసాగి, నవ గ్రహాల పూజ, చండీయాగం మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించరు .గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భూలక్ష్మి-మహాలక్ష్మి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గాదె స్రవంతి%-%సుధాకర్ దంపతులు మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం మన బాధ్యత" అని తెలిపారు. కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహణలో గ్రామ పెద్దలు, స్థానిక యువత, మహిళా సంఘాలు విశేషంగా సహకరించారు.

# మున్సిపల్ కమిషనర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి

**కూల్చిన స్థానంలో యధావిధిగా దేవాలయాలు పునర్ నిర్మించాలి**

**టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**




**గోదావరిఖని నవంబర్ 08 (నినాదం):** నియోజకవర్గం పరిధిలోని గోదావరిఖని ప్రాంతంలో.. స్థానిక ప్రజలను సంప్రదించకుండా.. రాత్రి కి రాత్రీ.. 200 లకు పైగా దారి మైసమ్మ ,పోషమ్మ తల్లుల ఆలయాలను కూల్చడాన్ని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల వైఖరినీ తీవ్రంగా ఖండించారు. రామగుండం నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట, రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇళ్లను, దుకాణ సముదాయాలను కూల్చుతున్న తరుణంలో ఈ ప్రాంతంలో ప్రజలు, స్వచ్ఛందంగా అభివృద్ధికి సహకరించిన ప్పటికీ..ఇదే అదునుగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే విధంగా ఈ ప్రాంతంలో అలజడులు సృష్టించే విధంగా తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవతలైన పోచమ్మ దారి మైసమ్మ తల్లుల దేవాలయాలను కూల్చే క్రమంలో ప్రజలతో సంప్రదింపులు జరపకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రాంత ప్రజలు నిత్యం కొలిచే పోచమ్మ దారి మైసమ్మ తల్లుల దేవాలయాలను కూల్చడం దురదృష్టకరం, ఇది దేనికి సంకేతం అని శంకర్ గౌడ్ ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో, హిందూ ముస్లింలకు కులాలు మతాలకు మధ్య గొడవలు, అల్లర్లు సృష్టించడానికి అధికారులు ఈలాంటి చర్యలు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే.. మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి ప్రమేయం లేకుండానే ఇదంతా జరిగిందా అని ప్రశ్నించారు. ఒకవేళ ఈ దేవాలయాల కూల్చిన ఘటనలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి ప్రమేయం లేకుంటే.. మున్సిపల్ కమిషనర్ గారిని బాధ్యత వహిస్తూ వెంటనే సస్పెండ్ చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే 200 పైగా దేవాలయాలు కూల్చిన స్థానంలో యధావిధిగా పోచమ్మ, దారి మైసమ్మ దేవతల ప్రతిమలతో ఆలయాలను పునర్నిర్మించాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బీక్షపతి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మధు ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ





**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** యూత్ కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల మధు, విష్ణు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుల పుట్టినరోజులు పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు మార్కెట్ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు, పన్నాల రాములు, దామోదర్ రావు, పదాల అజయ్ గౌడ్, డాక్టర్ రమాదేవి తోపాటు కాంగ్రెస్ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తో కలిసి పండ్లు , కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి కె ప్రభాకర్, మోబిన్, ఫారూఖ్, బాబర్, వసీం, గడ్డం రవి గౌడ్, అమిరిశెట్టి రాజలింగు, తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 8.(నినాదం)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం డీసీసీ క్యాంపు కార్యాల యంలో ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశకుడైన, ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు ప్రేరణగా నిలుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీహరి రావు కేకు కట్ చేసి నిర్మల్ ,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి ,అబ్దుల్ హాది లకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాలొని కేక్ కట్ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి దీర్ఘాయుష్షు ఇవ్వాలని భగవంతుని వేడుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన శంకరయ్య గౌడ్



**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీని వాసరావు నేతృత్వంలో సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు యాదవ సంఘం అధ్యక్షు లు తాత సదానందం యాదవ్,సహకార ఉద్యోగు ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొంగుని శం కరయ్య గౌడ్,రజక సంఘం నాయకులు నిట్టూరి సంపత్ లను జాగృతి కండవకప్పి కవిత సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి లో చేరిన తాత సదానందం యాదవ్, బొంగోని శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్ర మించినట్లుగానే, పెద్దపల్లి జిల్లాలో జాగృతి బ లోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమ స్యల పరిష్కారానికి చొరవ చూపుతామని తెలి పారు.

## సీఎం, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు

**పేద ప్రజల సేవయే తన వృత్తి**

**లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. తిరుమలరావు**



**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామం లో శనివారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, డాక్టర్ జూ పల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ల జన్మదిన వేడుకలు గ్రామ ప్రజల సమక్షం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూపల్లి తిరుమలరావు మాట్లాడుతూ, పేద ప్రజల సేవ తన వృత్తిగా బడుగు బలహీ నవర్గాలకు అ నేక సంక్షేమ పథకాలను చేరేలా కృషి చేస్తున్నార ని కొనియాడారు. అలాగే భగవంతుని దీవెనలతో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సీఎం, ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తమ గ్రా మాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహి ళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేసి ప్రజల మన్నలను పొందాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం)** క్రమశిక్షణ, నిబద్ధతతో విధులునిర్వహించి ప్రజల మన్నలను పొందేలా పనిచేయాలని వనపర్తి సీఐ కృష్ణయ్యసూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్‌సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించినఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనపరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంటవ్యాయామం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడంమానివేయాలన్నారు. రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని, వీక్లీ పరేడ్‌వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కిఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలుపొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకు, జిల్లాకు మంచి పేరు తెచ్చేలాగా పనిచేయాలని అన్నారు. సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొనితమ సమస్యను తెలియజేసుకోవచ్చుని అన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిఐనరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## విజ్జన్నకు మంత్రిగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలి

**మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**

**ఘనంగా సీఎం, ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు**





**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు మంత్రిగా సేవ చేసి భాగ్యాన్ని కల్పించాల ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకా ష్ రావు కోరారు. శనివారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప ట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలోముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. అలాగే మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్న య్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత దం పతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించి, సుమారు వేయిమందికి అన్నదా నం చేశారు. ఈ కార్యక్ర మాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, డి.దామోద రావు, పన్నాల రాములు, పదాల అజయ్ గౌడ్, జానీ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, ఎం. రవీందర్, కే. ప్రకాష్ రావు, అంతటి సాగర్, అంత టి లక్ష్మణ్, అభినవ్ గౌడ్,అమీరిశెట్టి రాజలింగం, తిరుపతి, మాజీ కౌన్సిలర్ లు దున్నపోతుల రాజ య్య, నిషాద్ రఫీక్, చింతల సునీత,డి.మధు, వి ష్ణు, మోబిన్, ఫరూక్, బాబార్, వసీం, ఆసిఫ్, మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ అమీనుద్దీన్ తదితరులు పా ల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) నవంబర్ 8.(నినాదం):** భైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రజలందరికీ , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,నూతన రేషన్ కార్డులు మంజూరు, ప్రతి గ్రామంలో 5 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. వాటికి సంబంధించిన డబ్బులు కూడా రిలీజ్ కావటం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్ మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, %టావీజ% డైరెక్టర్ లు రమేష్, దత్తు రామ్ పటేల్, అరుణ్, భైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీక్షిత్,మాజీ సర్పంచ్ లు దుప్పి గణేష్, మాక్బుల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్ చౌదరి,హైమద్ ఖాన్,%ాణ% ఆలా,రసూల్ కురుషి, సోమాజి, కిషన్,గున్ను బాయి,ఇమ్రాన్, అవినాష్,అర్జున్, ప్రవీణ్,లాల, సాయి మరియు కార్యకర్తలు ఉన్నారు.

## గర్రెపల్లిలో సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**-మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అజయ్ గౌడ్**



**సుల్తానాబాద్, నవంబర్ 08(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పెద్దపల్లి ఎమ్మెల్యే విజ య రమణా రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి ఘనంగా వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్రెపల్లి మా జీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అ ధ్యక్షులు పదాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ,ప్రజ ల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ము ఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , పెద్దపల్లి ప్రజల మనసు గెలుచుకున్న విజయ రమణా రావు కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నా ను. వీరి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, వీర గోని రమేష్ గౌడ్, ఐతరాజ్‌పల్లి మాజీ సర్పంచ్ వెం కన్న,సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సింగిల్ విం డో మాజీ చైర్మన్ కల్లేపల్లి జానీ,గర్రెపల్లి మాజీ ఉప సర్పంచ్ మధు, కాంగ్రెస్ నాయకులు చక్రధర్, రాజి రెడ్డి, కొమురెల్లి,పులి లచ్చయ్య గ్రామ పెద్దలు , ప్ర జా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**పట్టణ సీఐ శివశంకర్**

**కోదాడ, నవంబర్ 08(నినాదం):** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని కోదాడ పట్టణ సిఐ శివశంకర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో వివిధ ప్రధాన కూడలి వద్ద మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరికీ పట్టణ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం వాహనదారుల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే మహిమ గల కనకదుర్గమ్మ

**కనకపూర్‌లో కొలువైన అమ్మవారు**

**నిత్య పూజలు**

**భక్తి, విశ్వసానికి ప్రతీక అమ్మోరు**





**నిర్మల్ ప్రతినిధి,(లోకేశ్వరం),నవంబర్ 8.(నినాదం):** లోకేశ్వరం మండలం , కనకాపూర్ గ్రామం నిర్మల్ జిల్లా ఆధ్యాత్మిక కథ: విజయవాడలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గా దేవి ఆలయం లాగా,నిర్మల్ జిల్లా,లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో కొన్ని సంవత్సరాల కిందట. పంటలు బాగా పండగ అయోమయ స్థితిలో ఉండగా లోకేశ్వర్ మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వర అతి పురాతన అతి మహిమగల శివాలయం ఒకప్పుడు ఎవరికీ తెలియదు. అతి చిన్న వయసులో చుట్టూ ముళ్ళ పొదలు దాంట్లోకి వెళ్లాలంటే భయపడే స్థితిలో ఉండే ఆ ఆలయానికి శివునికి సేవ చేయాలనే ఉద్దేశంతో గతంలో కరెంటు రాకపోకలు లేకపోయినా అక్కడే ఉంటూ చిన్న వయసులో శివుని సేవ చేసి దిన దినాన ఆలయానికి భక్తులు వచ్చి దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో అనాధలకు అన్నదానాలు. ఎన్నో సేవా కార్యక్రమాలు మహా యజ్ఞాలు చేస్తూ బ్రహ్మేశ్వర శివాలయానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చారు శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామి ని కనకాపూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు వెళ్లి మా గ్రామంలో పంటలు పండడం లేదు. మరికొందరు అనారోగ్యాన బారిన పడుతున్నారు. బతుకుదెరువు కోసం వివిధ గ్రామాలకు జీతాల కోసం వెళ్తున్నారు ఎలా చేయాలి స్వామి అని అడగగా మీ గ్రామం పేరు కనకాపూర్ కావున శ్రీ కనకదుర్గాదేవి ఆలయాన్ని నిర్మిస్తే అంతా మంచి జరుగుతుందని చెప్పగానే గ్రామ పెద్దలు గ్రామస్తులు కలిసి చర్చించుకుని మన గ్రామంలో ఎలాగైనా శ్రీ కనకదుర్గ దేవి ఆలయాన్ని నిర్మించాలని. స్వామివారిని గ్రామానికి ఆహ్వానించి స్థలాన్ని పరిశీలించి భూమి పూజ నిర్వహించారు శ్రీ కనక దుర్గాదేవి ఆలయం పూర్తి కాగానే తేదీ 01-11-2007 గురువారం రోజున ఉదయం 11:05 నిమిషాలకు ధనుర్ లగ్నంలో అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుపబడింది 11 రోజులు గ్రామస్తులంతా నియమనిష్ఠలతో మాంసాహారం మద్యం మాని పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులంతా కలిసి పాల్గొన్నారు మహా యజ్ఞం ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించిన సంవత్సరం నుండి కోరిన వారి కోరికలు తీరుస్తూ ప్రతి సంవత్సరం అమ్మవారికి మొక్కుకొని పంటలు పెట్టడం ప్రారంభించారు పంటలు బాగా పండి గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటున్నారు కనకాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గా దేవి ఆలయం కూడా భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. గ్రామస్థుల శ్రమతో,సహకారంతో నిర్మించబడిన ఈ ఆలయం ఇప్పుడు ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. భక్తుల రాకపోకలు:ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు మహారాష్ట్ర,హైదరాబాద్‌తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా వస్తున్నారు.





అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయని భక్తులు నమ్మకం కలిగి ఉన్నారు. ప్రతి పౌర్ణమి,దసరా, నవరాత్రి వేళల్లో ఆలయం భక్తులతో నిండిపోతుంది. శ్రీ కనకదుర్గా అమ్మవారు భక్తుల మనోకామనలను తీర్చే శక్తిగా పూజించబడుతున్నారు. ఆలయ పరిసరాలు ప్రశాంతతతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. సత్యానంద సరస్వతి స్వామి గ్రామస్థుల సహకారంతో నిర్మిత ఆలయం. వరాత్రుల్లో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు.. కనకదుర్గ దేవి అమ్మవారి ప్రత్యేకత ప్రతి రోజు శుక్రవారం,పౌర్ణమి రోజున భక్తుల రద్దీ మహారాష్ట్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారు



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేములవాడ, నవంబర్ 08(నినాదం):** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదు!

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆరోపణలు అర్ధరహితం: ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 8 నినాదం:** 73ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే ను నాపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఆరోపణలు అర్థరహితం ఆది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా మనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ నాకు జగిత్యాలలో అన్ని వర్గాల స్నేహితులు ఉన్నారు వ్యాపారవేత్తలు కూడా ఉన్నారన్నారు ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవడంలో నా మద్దతు ఎప్పటికీ ఉ ఒడదన్నారు.వివాద కాంప్లెక్స్ లో వ్యాపార భవన ప్రారంబానికి వెళ్లిన శ్రావణి మున్సిపల్ అనుమతులు ఎప్పుడు ఇచ్చారు.మాజీ మంత్రివర్యులు కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారు. దీని సంగతేంటి. నా పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలన్నారు చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు నాకు నా కుటుంబానికి అవసరం లేదు ఉండదన్నారు నా జీవితం తెరచిన పుస్తకం జగిత్యాల ప్రజలందరికీ తెలుసన్నారు బురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందన్నారు.ఏ



విషయం లో నైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తా అసత్య ప్రచారాలు,వార్తలు రాయవద్దని కోరుతున్న మన్నారు.అన్ని వేళలా ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు అండగా ఉంటామన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు..నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోప అన్నారు జగిత్యాల అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తా మన్నారు.ప్రజల డబ్బు ప్రజలకు అందించే విదంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యత అన్నారు.నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నచేస్తున్నారన్నారు జగిత్యాల తిప్పన్నపెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితరప్రతిపాదనలు ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లడం నా వంతు బాధ్యతఅన్నారు కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం మన్నారు.నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం నా ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యం,పట్టణాన్ని ప్రణాళిక బద్దంగా,జగిత్యాల నియోజకవర్గాని సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు జగిత్యాల ప్రజలు చైతన్య వంతులు వారికి అన్ని తెలుసునని అన్నారు.138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్ స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నా మన్నారుఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్ బాలే శంకర్ క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ ముస్కు నారాయణ రెడ్డి కుసరి అనిల్ దుమాల రాజ్ కుమార్ బద్దం జగన్ పంబల రాము శ్రీనివాస్ తిరుమలయ్య బోడ్ల జగదీష్ అహమ్మద్ కోరే గంగమల్లు రామ్మోహన్ రావు గుర్రం రాము క్యాదసు నవీన్ కూతురు శేఖర్ అరుముల్ల పవన్ దాసరి ప్రవీణ్ పోతునుక మహేష్ లవంగ రాజేందర్ రామకృష్ణ రెడ్డి శరత్ రావు రంగు మహేష్ శ్రీరామ్ భిక్షపతి ప్రవీణ్ రావు గౌస్ వంశీబాబు గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిర్వాహకులు సహకరించాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం) వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం కొత్తకోటలోని పాక్స్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులోఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని, కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం చేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు.జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్ మోహన్ ఇతర అధికారులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు





## అధికార పార్టీ దౌర్జన్యాలకు భయపడొద్దు

### బీఆర్ఎస్ అందరికీ అండగా ఉంటుంది.. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భరోసా

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 8 (నినాదం):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు భయపడవలసిన అవసరం లేదని, వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భరోసా కల్పించారు. శనివారం రహమత్ నగర్ డివిజన్ 152 నుండి 160 బూతుల ఇన్చార్జీలు, ఎన్నికల బాధ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాబోయే 48 గంటల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించవలసిన వ్యూహాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూతు ఇన్చార్జీలు అత్యంత అప్రమత్తంగా మెలగాలని, రాబోయే 48 గంటలు ఎంతో విలువైనవని చెప్పారు. ప్రతి ఓటరును పోలింగ్లో పాల్గొనే విధంగా విజ్ఞప్తి చేయాలని కోరారు. గత 20 రోజులుగా నాయకులు, కార్యకర్తలు, శ్రమించిన విధానం ప్రచార కార్యక్రమాలు సమీక్షించి పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు స్థానిక నాయకులు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు





## ఎస్.. విజయ్‌ను పెళ్లి చేసుకోబోతున్నా

### తనకోసం నిలబడే వ్యక్తి కావాలనుకున్నా

ఎట్టకేలకు రష్మిక తన పెళ్లిపై క్లారిటీ ఇచ్చారు. నటుడు దేవరకొండ విజయ్‌ను వివాహం చేసుకోబోతున్నట్లు చెప్పారు. అలాగే ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు అనుకున్నదే నిజమని ఒప్పుకున్నారు. తన కోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గతకొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండింగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్న సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నట్లు వివరించారు. నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా అని చెప్పారు. ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు. అక్టోబర్ 3న రష్మిక, విజయ్‌ల నిశ్చితార్థం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈ మధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. ఇప్పుడు విజయ్‌తో పెళ్లి విషయంలో స్పష్టమైన సమాధానమిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## రజనీకి అరుదైన గౌరవం

### అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈఎ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.



NINADAM CINEMA


## చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక

మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్ట్‌లు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్ట్‌లు పెట్టిన విషయం తెలిసిందే.




## కశ్మీర్‌లో వాలిన అనుమానం పక్షి

సిద్దు జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు సినిమాతో రైటర్ కమ్ డైరెక్టర్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు విమల్ కృష్ణ. తాజాగా విమల్ కృష్ణ మరో క్రేజీ ఎంటర్‌టైనర్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం అనుమాన పక్షి. ఈ మూవీ టీం కశ్మీర్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. జీరో అనుమానంతో కశ్మీర్ షెడ్యూల్ పూర్తయిందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో రాగ్‌మయూర్ అండ్ టీం దిగిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్‌తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు తర్వాత చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787